




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 01 జూన్, 2025 | 16 పేజీలు


## భూభారతి అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

### వనమహోత్సవ నిర్వహణకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై అమలుకు పకడ్భందీగా ఏర్పాట్లు చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ, వీరబ్రహ్మచారి, డిఎఫ్‌వో విశాల్‌లతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్...

16లో

## పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి



16లో

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త

పొగాకు ఉత్పత్తుల వాడకం వలన ఆరోగ్యానికి హానికర మని మహబూ బాబాద్ జిల్లా ప్రధా న్యాయ మూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మొదటగా న్యాయశాఖ ఉద్యోగులచే మేము పొగాకు ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించబోమని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు.

## ఎస్పీ ఎదుట లొంగిపోయిన 8 మంది మావోయిస్టులు


### "పోరు కన్నా ఊరు మిన్న" అనే పేరుతో లొంగిన మావోయిస్టులకు ఆర్థిక సహాయం. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్



2లో

గడచిన సంవత్సర కాలంగా మావోయిస్టులకు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఎదురు కాల్పుల ఘటనలతో, పోలీసులకు లొంగి పోతున్న మావోయిస్టులతో తెలంగాణలో మావోయిస్టులు తుడిచి పెట్టుకు పోతున్నారనే సంకేతాలు కనబడుతున్నాయి. ఈ క్రమంలోములుగు జిల్లాలో ఎనిమిది మంది మావోయిస్టులు శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు.

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త





- పుష్కరాల విధుల్లో నిమగ్నమైన అధికారులకు కృతజ్ఞతలు
- రాబోయే గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలి
- పుష్కరాల ద్వారా ఆర్టీసీకి 10 కోట్ల ఆదాయం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### ప్రభుత్వ ఆలోచనను ఆచరణలో పెట్టాల్సింది

# అధికారులే..

2లో

ప్రభుత్వం ఏదైనా ఆలోచన మాత్రమే చేస్తుందని ఆచరణలో పెట్టాల్సింది అధికారులేనని, మీలాంటి అధికారులు సమగ్ర కార్యాచరణతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..పుష్కరాలు ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారని తెలిపారు.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

# ప్రభుత్వ ఆలోచనను ఆచరణలో పెట్టాల్సింది అధికారులే..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :

ప్రభుత్వం ఏదైనా ఆలోచన మాత్రమే చేస్తుందని ఆచరణలో పెట్టాల్సింది అధికారులేనని, మీలాంటి అధికారులు సమగ్ర కార్యాచరణతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..పుష్కరాలు ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారని తెలిపారు. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తేనే అది అమలు అవుతుందని నిరూపించారని, పుష్కరాల వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినట్లు తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సరస్వతి పుష్కరాల' నిర్వహణను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుని నిర్భహించినట్లు తెలిపారు. పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిజానికి పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని, ఏ చిన్న పొరపాటు జరిగినా, నిరక్ష ్యంగా ఉన్నా జరిగే నష్టం అంతా ఇంతా కాదని పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉంది పనులు చేయడానికి ఆటంకం ఏర్పడింది, అయినా ఇంజినీరింగ్ అధికారులు పనులను.పూర్తి చేశారని అభినందించారు. మనకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉంది అయినా మీరంతా కష్టపడి ఒకరికొకరు సమన్వయం చేసుకుని... ఒక టీం వర్క్ లా పనిచేసి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. ఆ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకున్నారంటే అందుకు కారణం మీరేనని, మీరు పడిన శ్రమ మీరు చూపిన చొరవ విజయానికి కారణం అయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశనంలో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు చాలా కష్టపడ్డారని, పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భద్రత, నీటి సరఫరా, అన్నదానం, మెడికల్ సౌకర్యాలు, శౌచాలయాలు, విద్యుత్, పారిశుధ్యం, మీడియా కవరేజి ఇలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేశారన్నారు. యంత్రాంగం కృషి వల్లే తెలంగాణలో తొలిసారిగా కాశీ పండితుల చేతుల మీదుగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహించిన "సరస్వతి నవరత్న మాలా హారతి" కార్యక్రమం మొత్తం పుష్కరాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ పుష్కరాల ద్వారా ఆర్టీసీకి సుమారు 10 కోట్ల ఆదాయం వచ్చిందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని వినియోగించుకొని లక్షలాది మంది సోదరీమణులు పుష్కరాలకు విచ్చేశారని అన్నారు. 12 రోజుల పాటు దాదాపు 9 వేల ట్రిప్పులు బస్సులు నడిచాయని తెలిపారు. కొందరు సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, చిన్న చిన్న అంశాలను భూతద్దంలో చూపించే ప్రయత్నం చేశారని, అయినా భక్తులు అవన్నీ ఏమి పట్టించుకోకుండా లక్షలలో పుష్కర స్నానాలు చేశారని అన్నారు. మీడియా మిత్రుల సహకారం గురించి ఈ రోజు ప్రత్యేకంగా చెప్పుకోవాలని, ఎప్పటి కప్పుడు పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని భక్తులకు తెలియజేసి విజయవంతంగా కావడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ సహకారం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. స్వచ్ఛంద సంస్థల కృషి ప్రశంసనీయం. వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమేనని రానున్న గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ విషయంలో అసలు రాజీ పడబోమని, ఈ పుష్కరాల్లోని లోటుపాట్లను గుర్తించి అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని అన్నారు. ముఖ్యంగా యంత్రాంగం యొక్క పాత్ర చాలా కీలకమని ప్రభుత్వం మీ వెంట ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు. కాళేశ్వరానికి వెళ్లే జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో కాళేశ్వరం, ఇతర ప్రాంతాల్లో కొత్త బస్సు డిపోల నిర్మాణానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఓవైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే తొలిస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఉచిత బస్సు, 200 లోపు యునిట్లు ఉచిత విద్యుత్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి లాంటి అనేక ప్రతిష్ఠాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామని, అయినా... కొందరు పనిగట్టుకొని మేం ఏమి చేయడం లేదంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

**ఈ పుష్కరాల స్ఫూర్తితో అధికారులు మరింత జోష్ తో...** టీం వర్క్ తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆలోచనలు, ప్రాధాన్యాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అభినందించారు. ప్రమాదంలో మరణించిన కొమరవెల్లి గ్రామస్థులకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే వడదెబ్బకు గురై మరణించిన పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

**భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..**
జిల్లా యంత్రంగా ఆశాంతం కష్టపడి పనిచేసి సరస్వతి పుష్కరాలను విజయవంతం చేసినట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలను బ్రహ్మాండంగా నిర్వహించిన యంత్రాంగం యొక్క కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి విజయానికి తోడ్పడ్డారని తెలిపారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో మంత్రి శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పుష్కరాలు విజయవంతంగా కావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కొమరపల్లి గ్రామస్తులు ఇద్దరు వ్యక్తులు ప్రమాదంలో చనిపోయారని ప్రభుత్వం తరఫున పరిహారం అందజేయాలని సూచించారు. కనువిప్పు కలిగి విధంగా విజయవంతం చేశారని జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర మంత్రివర్యులు సిబ్బందిని అధికారులను ఆయన అభినందించారు. రానున్న గోదావరి పుష్కరాలకు ఈ అనుభవం ఉపయోగపడుతుందని గోదావరి పుష్కరాలకు కుంభమేళాలను మైమరిపించే విధంగా భక్తులు వచ్చే అవకాశం ఉందని ఏలాంటి లోటుపాట్లు రాకుండా చేసేందుకు సరస్వతి పుష్కరాల అనుభవం దోహదపడుతుందని తెలిపారు.

**ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..** 12 రోజులు జిల్లా యంత్రాంగం మకాం వేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్లు పరిశీలిస్తూ పర్యవేక్షిస్తూ సమస్యలు పరిష్కరించి విజయవంతం చేశారని తెలిపారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే సౌకర్యాలు కల్పించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా యంత్రాగానికి ధన్యవాదాలు తెలిపారు ప్రయోగరాజ్ ను తలపించే విధంగా కాళేశ్వరంలో పుష్కరాలు ఎంతో అద్భుతంగా జరిగాయని ఆయన తెలిపారు.

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...** యంత్రాంగమంతా ఒకతాటిపై నిలబడి అహర్నిశలు శ్రమించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. సమగ్ర ప్రణాళికలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. 12 రోజులపాటు సరస్వతి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించామని ప్రతి ఒక్కరిని అభినందించారు. మూడు నెలల ముందు నుంచి సమగ్ర ప్రణాళికలు చేశామని 12 సంవత్సరాలకు వచ్చే పుష్కరాలను ప్రణాళికలు ప్రకారం నిర్వహించామని తెలిపారు. రోజురోజుకు భక్తులు రద్దీ పెరిగిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు తెలిపారు. కాళేశ్వరం చిన్న గ్రామమైనప్పటికీ 30 లక్షలు కంటే ఎక్కువ మంది భక్తులు భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ప్రతి ఒక్కరి కాంట్రిబ్యూషన్ 12 రోజులు రేయింబవళ్ళు విధులు నిర్వహించారని అన్నారు. పుష్కరాలు ముందు పుష్కరాలు తర్వాత పారిశుధ్య కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యమని ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా 24..7 నిరంతరం విద్యుత్ అందించారని అభినందించారు. వర్షాలు వచ్చి రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన 30 నిమిషాల్లో విద్యుత్ సేవలు పునరుద్ధరించారని అభినందించారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది, ఎన్డిఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, మెడికల్ సిబ్బంది వడదెబ్బ నుండి భక్తులను కాపాడారని తెలిపారు. పోలీస్ శాఖ వాహన రద్దీ పెరుగుతున్న క్రమంలో రాత్రికి రాత్రే పార్కింగ్ ఏర్పాటు చేసి ఉచిత షటిల్ బస్సులు ఏర్పాటు చేసి భక్తులను తరలించారని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ నిరంతరాయ మంచినీరు సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారని అన్నారు. 45 డిగ్రీలు కంటే ఎండ తీవ్రత అధికంగా ఉన్నది, అనుకోకుండా అధిక వర్షపాతం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్లామని తెలిపారు. దేవాదాయ ధర్మదాయ శాఖ పనితీరును ఆయన అభినందించారు. దేవాలయంలో భక్తులు నియంత్రణ చర్యలు రెడ్డిని చాలా బాగా మేనేజ్ చేశారని అభినందించారు. ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు కార్యాచరణలతో ముందుకు వెళ్ళామని సీఎస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్ తదితరులు సలహాలు సూచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఆయన తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రతిరోజు పర్యవేక్షణ చేశారని వారి సూచనలు విజయ వంతానికి ఎంతగానో దోహదపడ్డాయని తెలిపారు.

**ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ..** సరస్వతి పుష్కరాలు 12 రోజులు నిర్విరామ కృషిచేసినట్లు తెలిపారు. అన్ని శాఖలు సమిష్టి కృషితో పుష్కరాలను విజయవంతం చేశా యని తెలిపారు. గత రెండు మూడు నెలల నుంచి మనం ఎన్నో అంచనా లను పెట్టుకుని చేయడం వల్ల పుష్కరాలు విజయ వంతమైనట్లు తెలిపారు. ఎన్నో చాలెంజెస్ వచ్చాయని పుష్కరాలు విధులు ఎంతో సంతృప్తిని ఇచ్చా యని అన్నారు. ప్రతిరోజు ఒక ఛాలెంజ్ గా తీసుకొని ముందుకు వెళ్ళామన్నారు. పార్కింగ్ సమస్య వచ్చిందని వర్షాలు వల్ల ఇబ్బం ది వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పునరుద్ధరణ పనులు చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించిన ప్రతి ఒక్కరికి సెల్యూట్ చేస్తున్నానని తెలిపారు. 24 గంటలు కష్టపడి వర్షం వచ్చినా ఎండ తీవ్రత వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేసిన తెలిపారు. అనంతరం పుష్కరాల విధులు నిర్వహించిన జిల్లా అధికారులను, సిబ్బందిని శాలువా, మెమెంటో తో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి శ్రీ, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం విజయభాను, ఆర్డిఓ రవి, ఎస్పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీ ఎదుట లొంగిపోయిన
# 8 మంది మావోయిస్టులు...

### "పోరు కన్నా ఊరు మిన్న" అనే పేరుతో లొంగిన మావోయిస్టులకు ఆర్థిక సహాయం. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఐపిఎస్.

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త

గడచిన సంవత్సర కాలంగా మావోయిస్టులకు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. ఎదురు కాల్పుల ఘటనలతో, పోలీసులకు లొంగి పోతున్న మావోయిస్టులతో తెలంగాణలో మావోయిస్టులు తుడిచి పెట్టుకు పోతున్నారనే సంకేతాలు కనబడుతున్నాయి. ఈ క్రమంలోములుగు జిల్లాలో ఎనిమిది మంది మావోయిస్టులు శుక్రవారం ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. లొంగిపోయిన వారి వివరాలు.. దొర్పెట్టి మిర్గు అలియాస్ లింగ అలియాస్శాంశివలాల్(35), మడవి టిడో అలియాస్ రామె(25), మిడియం బీమా (32), ఉయిక అనిత(22), మడకం (30), సోయం భీమ్ (28), మడవి మడక అలియాస్ గుడ్డు (20), మడవి ఇడుమ అలియాస్ భాస్కర్(38). శాంతి మార్గాన్ని ఆశ్రయించిన వారికి ములుగు ఎస్పీ తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ. 25,000 చెల్లించి ప్రభుత్వ పునరావాస పథకాల ద్వారా భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం "పోరు కన్నా ఊరు మిన్న" అనే పేరుతో లొంగిన మావోయిస్టులకు ఆర్థిక సహాయం అందిస్తుంది అని, మళ్లీ తమ ఊరికి వెళ్లాలని ఇది మంచి పరిణామం అని పేర్కొన్నారు. తెలంగాణలో మావోయిస్టులకు స్థానం లేదని, తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతున్న ఈ సమయంలో ఇతర రాష్ట్రాల మావోయిస్టులు చొరబడేందుకు యత్నిస్తే, తెలంగాణ పోలీసు శాఖ సహించబోదని స్పష్టం చేశారు. భద్రపరచడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మావోయిస్టులు తమ కాలం చెల్లిన సిద్ధాంతాలను వదిలేసి ప్రజల మధ్య జీవించాలి అని, ప్రభుత్వం వారిని స్వాగతిస్తుంది అని, స్వచ్ఛందంగా లొంగిపోతే పూర్తి సహకారం అందిస్తాం అని ఎస్పీ శభరీష్ పిలుపునిచ్చారు. ఈ లొంగుబాటుతో ములుగు జిల్లాలో శాంతికి మరింత బలం చేకూరనుంది అని, మావోయిస్టుల నుంచి, మావోయిస్టు ప్రభావిత గ్రామాలకు ఇది ఓ సానుకూల సంకేతంగా భావిస్తున్నామని అన్నారు.

# రాజన్న ఆలయ కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**- అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి**

**- గోవుల మృతిపై అసత్య ప్రచారాలు చేయవద్దు**

**- ఐదుగురు పశువైద్యాధికారులతో నిత్యం గోవులకు వైద్య చికిత్సలు - త్వరలో కోడెల పంపిణీకి ఏర్పాట్లు**

**- తిప్పాపూర్ గోశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత , పరిసరాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## డిగ్రీ అడ్మిషన్లకై దోస్త్ రెండవ విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలు

*ప్రభాతవార్త ( విద్యా విభాగం) హనుమకొండ మే 31:*

స్థానిక ప్రభుత్వ కాకతీయ కళాశాల (అటానమస్)లో అడ్మిషన్లకు రెండవ విడత రిజిస్ట్రేషన్లు మే30 నుండి జూన్ 8 వరకు చేసుకోవచ్చని పిన్సిపాల్ ( ఎఫ్ ఎ సీ ) ప్రొఫెసర్ గుర్రం శ్రీనివాస్ తెలియజేశారు. కాకతీయ ప్రభుత్వ కళాశాలలో బి ఎ (ఎచ్ఈ పి, ఈ పి పి, ఎచ్ పి పి, జర్మలిజం) కోర్సులు బి.కామ్ (కంప్యూటర్స్, బ్యాంకింగ్ సర్వీసెస్, బిజినెస్ అనలిటిక్స్ ), బి బి ఎ (అడ్మి నిస్ట్రేషన్, రిటైల్ ఆపరేషన్స్) బీసిఎ; బిఎస్సి (బీజడ్.సి, మైక్రో బయాలజీ, బయో టెక్నాలజీ, క్రాప్ ప్రొడక్షన్, ఫిషరీస్), బిఎస్సి (ఎం.పి.సి. డేటాసైన్స్ ,హానర్స్, ఎలాక్ట్రానిక్స్, స్టాటిస్టిక్స్ జియాలజీ) ఇంగ్లీష్ మీడియము కోర్సులలో సీట్లు ఉన్నాయని జూన్ 8 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని కాకతీయ ప్రభ్భుత కళాశాల (అటానమస్ఖ)కు వెబ్ అప్షన్లు ఇవ్వాలని ప్రిన్సిపాల్ తెలిపారు. అడ్మిషన్ల పట్ల ఏమైన సందేహాలు ఉంటె దోస్త్ కో ఆర్డినేటర్ ఎం.రవికుమార్ ను 9963310013 ద్వారా సంప్రదించి తగు సమాచారం పొందవచ్చని తెలిపారు.



## ఉద్యోగ విరమణ తర్వాత ఆరోగ్యకర జీవనం కలిగి ఉండాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త:*

ఉద్యోగ విరమణ తరువాత ఆరోగ్యకర జీవనం కలిగి ఉండాలి" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు,



విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ 31 సాయంత్రం ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సమావేశం రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అద్యక్షతన జరుగగా అందు లో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు, నిబద్ధత, సమయపాలన, పని పట్ల అంకితభావం ఉద్యోగి ని ఉన్నతంగా చూస్తాయి అన్నారు, ప్రతి ఉద్యోగి వీరిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు, ఈ కార్యక్రమం లో బోధనా, బోధనేతర సిబ్బంది అయన సేవలను అబినందించారు, ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం తరపున శాలువా, జ్ఞాపిక, బోకే, ప్రశంసా పత్రం అందచేసారు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు సంయోజకులు గా వ్యవహరించారు.

## ప్రభుత్వ శాఖల సమన్వయ సమావేశం

*బచ్చన్నపేట, మే 31 ప్రభాతవార్త:*

మండల ప్రత్యేక అధికారి డి. రామరావు నాయక్ అధ్యక్షతన బచ్చన్నపేట రైతు వేదికలో అన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌లతో సమన్వయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అంశాలపై విలువైన



సమాచారాన్ని అందించారు. వైద్య అధికారి సీజనల్ వాహకం ద్వారా సంక్రమించే జనిత వ్యాధుల నివారణపై ఆరోగ్య ఉపన్యాసం నిర్వహించారు. ఎంపీడీవో ఏవి మల్లికార్జున పరిశుభ్రత స్వచ్ఛతా కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. మండల విద్యాశాఖ అధికారి వెంకట రెడ్డి బడి బాట కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. తహసీల్దార్ ఫణికిశోర్ భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి విత్తనాల పంపిణీ వ్యవస్థ గురించి వివరించారు.ఉప పోలీస్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ హమీద్ శాంతి భద్రతలు న్యాయ పరిరక్షణ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ప్రతినిధులు అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ప్రజల అభివృద్ధి, సమన్వయంతో కూడిన పాలన కోసం ఇలాంటి సమావేశాలు మరింత ప్రయోజనకరమవుతాయని ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బడుగులకు ఆసరా సీఎంఆర్ఎఫ్

*నర్మెట, మే 31 ప్రభాతవార్త:*

బడుగులకు ఆసరా పేదలకు అండ సిఎంఆర్ఎఫ్ అని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీ నారాయణ అన్నారు. మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవతో మంజూరైన రూ. పదివేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం లబ్ది దారునికి అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ శ్రీధర్ , ఏసర్ల అంజయ్య, వలబోజు శ్రీనివాస్, బండి అశోక్, కన్నెబోయిన రామకృష్ణ, గొట్టె రాజశేఖర్, తీగుళ్ల భూపతి, తిరుపతి, శివరాత్రి మహేష్, మేకల పెద్దాపురం, దొండకాయల కుమార్, కొలెపాక స్వామి, బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లల్ని పెంచమంటూ టీచర్లను తొలగిస్తారా..?

### సర్దుబాటు ఉత్తర్వులపై టిఎస్ యుటిఎఫ్ ఆగ్రహం

*జనగామ టౌన్, మే 31 ప్రభాతవార్త:*

ప్రభుత్వపాఠశాలల్లోవిద్యార్థుల నమోదు పెంచాలని, అభ్యసనా సామర్థ్యాలను పెంచాలని అందుకు ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను లేకుండా చేయడం దారుణమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టిఎస్ యుటిఎఫ్) జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు ,మడూరి వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఏటేటా తగ్గిపోతుందని, ఈ సంవత్సరం నమోదు పెంపుకోసం సమిష్టిగా కృషి చేద్దామని చెప్పిన విద్యాశాఖ అధికారులు కనీసం బడిబాట తర్వాత విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల మాటలు నమ్మి, సామాజిక బాధ్యతగా ,ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలనే తపనతో వేసవి సెలవుల్లోనే విద్యార్థుల నమోదు కోసం టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాతాలతో క్యాంపైన్ నిర్వహిస్తున్నామని, కానీ వాటిని నీరుగార్చే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం కాకుండానే, విద్యార్థుల నమోదును పట్టించుకోకుండా జూన్ 13 నాటికే సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని, తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, సంఘాలు కోరుతూ ఉంటే పట్టించుకోకుండా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు పేరిట ఇతర పాఠశాలలకు తరలించాలనే నిర్ణయం ప్రాథమిక విద్యా రంగానికి గొడ్డలి పెట్టని, దానిని తక్షణమే విరమించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు.10 మంది లోపు ఒక ఉపాధ్యాయుడు, 11 నుండి 60 మంది వరకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండాలని ఆదేశించడం సమంజసం కాదన్నారు. సంఖ్య తక్కువగా ఉన్నా చెప్పే సబ్జెక్ట్స్ తగ్గవు కదా ఈ విషయాన్ని ఎందుకు అధికారులు అర్థం చేసుకోలేక పోతున్నారని విమర్శించారు. అనేక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 లోపే ఉంటుందని, ఉన్న ఉపాధ్యాయులను తొలగిస్తే ,నాణ్యమైన విద్య ఎలా అందుతుందని , తల్లిదండ్రులకు నమ్మకం ఎలా కలుగుతుందో అధికారులు ఆలోచించాలన్నారు. కనీసం 40 వరకు ఇద్దరు, 41 నుండి 60 వరకు ముగ్గురు, 61 నుండి 90 వరకు నలుగురు ఉండే విధంగా నిబంధనలు సవరించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ప్రాథమిక పాఠశాలలను సహజమరణానికి గురిచేసే ఈ సర్దుబాటు ఉత్తర్వులు శ్రీ వ్నీ. 1267/ శ్రీప్ట్రు1/ 2024 తేదీ 28.05.2025 ను, మరియు జిఒ 25 లను సవరణ కోసం కలిసొచ్చే ఉపాధ్యాయ, పౌర సంఘాలతో కలిసి ఐక్య పోరాటం నిర్వహిస్తామని వారు ప్రకటించారు.






## నకిలీవిఅమ్మితే కఠిన చర్యలు

*భీమదేవరపల్లి మే 31 ప్రభాతవార్త:*

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. శనివారం రోజున మండల వ్యవసాయ అధికారి ఎల్ పద్మ ఆధ్వర్యంలో జిల్లా టాస్కోఫోర్స్ బృందం రాజ్ కుమార్ ,సంతోష్




మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేపట్టారు. అధికారులు ఈ తనిఖీలు షాపుల లైసెన్సు విత్తనాలు ఎరువుల స్టాక్ తో పాటు రైతులకు విక్రయిస్తున్న తీరు రికార్డుల నిర్వహణ పరిశీలించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎల్ పద్మ మాట్లాడుతూ విడిగా విత్తనాలను విక్రయించరాదని విక్రయించిన రైతు వివరాలతో పాటు రిజిస్టర్లు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. రైతులు డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని బిల్లు రసీదులలో జాగ్రత్తగా పంటపూర్తి అయ్యేవరకు భద్రపరచాలని, రసీదు పై రైతు సంతకము షాప్ యజమాని సంతకం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంగరఎస్సై దివ్య, ట్రేని ఎస్ఐ, టాస్కోఫోర్స్ బృందం తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ ముందు ఆత్మ హత్యాయత్నం

### అడ్డుకుని అత్యవసర వాహనంలో తరలించిన పోలీసులు

*నర్సింహులపేట,మే31 ప్రభాతవార్త:*

భార్యాభర్తల పంచాయతీలో నాకు న్యాయం జరగడం లేదని పోలీస్ స్టేషన్ గేటు ముందు మందు డబ్బాతో ఓ మహిళ ఆత్మ హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల పోలీస్ స్టేషన్ ముందు శనివారం రాత్రి చోటుచేసుకుంది..స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పిచ్చిరామ్ తండాకు చెందిన నూనావత్ వినోద గత కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య తగాదాలు నడుస్తున్నాయి.. అంతకు ముందు రోజు శుక్రవారం స్థానిక రైతు వేదిక కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల హామీ పత్రాలు స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పంపిణీ చేస్తుండగా.. నన్ను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ నాకు న్యాయం జరగడం లేదంటూ సమావేశం మధ్యలో కలుగజేసుకొని మొర పెట్టుకోవడంతో అక్కడ ఉన్న స్థానిక పోలీసులకు సమస్యను పరిష్కరించవలసిందిగా ఆయన ఆదేశించారు.శనివారం ఉదయం ఎస్సై సురేష్ భార్యా భర్తలను పిలిచి కౌన్సెలింగ్ చేశారు.. ఆమె భర్త నరేందర్ భార్యను వద్దని అంటుండడంతో వినోద పరిహారం కింద డబ్బులు ఇప్పించాలని కోరడంతో ఇవ్వనంటూ భర్త విభేదించాడు.దీంతో ఆమె నాకు న్యాయం జరగడం లేదని పోలీస్ స్టేషన్ గేటు ముందు మందు డబ్బాతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా అడ్డుకుని అత్యవసర వాహనం 108 ను పిలిపించి ఏరియా ఆసుపత్రికి పోలీసులు తరలించినట్లు తెలిసింది.

## కేయూ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*ఎడ్యుకేషన్ కేయు, మే 31 ప్రభాతవార్త:*

జూన్ 2 (సోమవారం) తెలంగాణా రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణం లో ఉదయం 8.00 గంటలకు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరై జాతీయ జెండా ఎగురవేస్తారని, ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని కోరుతూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కాటారం వార్త

## ఘనంగా వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ పూజ

మహాముత్తారం, మే 31, (ప్రభాతవార్త)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలో శ్రీ హేమ సాత్ మహారాజ్ ఆలయ ఆవరణలో శ్రీశ్రీశ్రీ బూనీల సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణంనకు శనివారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. శ్రీ హేమ మహారాజ్ ఆలయ వంశపారంపర్య పూజారులు శ్రీరామ్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీవైష్ణవ సాంప్రదాయ శాశ్వతంతో బ్రహ్మశ్రీ సముద్రాల రామాచార్యులు, సముద్రాల రమేష్ ఆచార్యులు, సముద్రాల కరుణాకారచార్యులు, కాటూరి వంశీకృష్ణ చార్యులు కరకమలాలచే తండావాసులు, గ్రామస్థుల సమక్షంలో ఘనంగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణంకు స్థపతి శ్రీధర్‌బాబు స్వహస్తంలచే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. బోర్లగూడెం పరిసర గ్రామాల ప్రజలు సుదీర్ఘకాలంగా వేచి చూస్తున్న ఆలయ నిర్మాణం పనులు జరుగడం ఈప్రాంత వాసుల్లో ఆనందం నెలకొంది. బోర్లగూడెం బాలాజీ తండాలోని మహిళలు అధిక సంఖ్యలో మంగళహారతులతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం



పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణంనకు శుక్రవారం సాయంత్రం పనులు ప్రారంభం కాగా హేమాస మహారాజ్ ఆలయం గోపురం పైకి నాగుపాము భక్తులకు దర్శనమిచ్చింది. శుక్రవారం సాయంత్రం వచ్చిన నాగేంద్రుడు వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేస్తున్న స్థలంలో జేసీబితో కందకం తవ్వతున్నంత సేపు ఆలయంపై నుండి పడగ విప్పి చూస్తు ఉండిపోయిందని తెలిపారు. శనివారం ఉదయం నుండి ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నంత సేపు ఆలయంలోనే ఉండి స్వామివారి హోమ కార్యక్రమాన్ని సైతం భక్తులో మధ్యలో ఉండి తిలకించినట్లు తెలిపారు. హోమం పూర్తయి శిలాన్యాస పూజ జరిగిన తరువాత నాగుపాము మహారాజ్ గర్భగుడిలోకి వెళ్లి అదృశ్యమైనట్లు తెలిపారు. ఈసంఘటనతో భక్తులలో మరింత విశ్వాసం నింపిందన్నారు. సుమారు 24గంటల పాటు నాగుపాము ఆలయ పనులు తిలకిస్తు ఉండి పనులు పూర్తికాగానే అదృశ్యం అవడం పట్ల ప్రజలు తమ అదృష్టంగా భావిస్తున్నారు. సాక్షాత్తు మహరాజ్ రాముఖ్ మహారాజ్‌లు నాగుపాము రూపంలో స్వామివారి ఆలయ నిర్మాణ పనులను తిలకించినట్లుగా భక్తులు విశ్వసిస్తున్నారు. ఈమహత్తర కార్యక్రమం ఆలయ చైర్మన్ అజ్మీర పూల్‌సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు లావుడే రామ్‌సింగ్ నాయక్, మాలోత్ నవరాం నాయక్, కోశాధికారి భూక్య రాంలాల్ నాయక్, బాలాజీ భజన మండలి అధ్యక్షులు భూక్య బాలు నాయక్, ప్రచార కార్యదర్శి లౌడియా రమేష్ నాయక్, అజ్మీర రాజు నాయక్, వాడియా సంతోష్, లావుడియా రవి, లౌడియా వెంకట్రామ్, భూక్య దేవ్ సింగ్, హట్కర్ బౌసింగ్, భూక్య సారయ్య నాయక్, హట్కర్ రఘు నాయక్, భూక్య పెద్ద రాంసింగ్ నాయక్, గ్రామస్తులు సూరెడ్డి నరసింహ రెడ్డి, ఠాగూర్ రవీందర్, అందె భాస్కరాచారి, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య కార్యకర్తకు అండగా పుట్ట మధు

**-బాణాసంచా పేల్చి బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు**

కాటారం, మే 31, (ప్రభాతవార్త)



మంథని నియోజకవర్గంలో సంచలనం సృష్టించిన బిఆర్ఎస్ పార్టీ నాయకున్ని అక్రమ అరెస్ట్‌ని ఎదుర్కోని వెనువెంటనే స్పందించి స్వయంగా హైదరాబాద్ వెళ్లి బెయిల్‌పై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బయటకు తీసుకొచ్చినట్లు బిఆర్ఎస్ శ్రేణులు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా కాటారం మండలకేంద్రంలో బాణాసంచా పేల్చి బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. ప్రజలతో పాటు కార్యకర్తలను కూడా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కంటికి రెప్పలా కాపాడుకుంటారని అన్నారు. శనివారం పుట్ట మధు కాటారంకి విచ్చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వారికి హృదయ పూర్వకంగా స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మీ చౌదరి, కొండగొర్ల వెంకటస్వామి, రామిళ్ల రాజబాపు, జక్కు శ్రవణ్, తైనేని సతీష్, మానెం రాజబాపు, వంగల రాజేంద్ర చారి, పంతకాని సదవలి, రమణతో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాము కాటుతో మహిళా మృతి

మహాముత్తారం, మే 31, (ప్రభాతవార్త)



మహాముత్తా రం మండలంలోని కోనంపేట గ్రామానికి చెందిన మడప సారక్క(48) అనే మహిళా పాము కాటుతో మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం సాయంత్రం సారక్క పశువులను కట్టేసేందుకు వెళ్లగా పాము కాటుకు గురైందని, ఈవిషయాన్ని గమనించకపోవడంతో రాత్రి అనారోగ్యం కావడంతో కుటుంబ సభ్యులకు తెలుపడంతో భూపాలపల్లి ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించినట్లు తెలిపారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**-అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్‌బాబు భరోసా**

**-రూ.లక్ష25వేల ఎల్ఓసి మంజూరి చేపించిన మంత్రి శ్రీధర్‌బాబు**

మహాముత్తారం, మే 31, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజక వర్గం మహాము త్తారం మండలంలోని బోర్లడెం గ్రామానికి చెందిన జంగపల్లి రాజయ్యకి రూ.1,25,000/- ఎల్ఓసీ మంజూరు చేసి ఇప్పించినట్లు తెలిపారు. కాగా శనివారం రాజయ్య అనారోగ్య వైద్య చికిత్స కు సంబంధించిన(రూ.1,25,000/-ఎల్ఓసీ)ని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కోసం మంత్రి శ్రీధర్‌బాబుకు తెలుపడంతో వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేపించి మంత్రి శ్రీధర్‌బాబు ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఆపదలో అండగా నిలిచిన మంత్రి శ్రీధర్‌బాబుకి జంగపల్లి రాజయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 108లో పండంటి మగ బిడ్డ ప్రసవం

మహాముత్తారం, మే 31, (ప్రభాతవార్త)



మహాముత్తారం మండలం స్థంభంపల్లి(పికే) గ్రామానికి చెందిన ఆర్క సుమలత 108 అంబులెన్స్‌లో పండంటి మగబిడ్డను ప్రసవించిందని 108జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు శనివారం తెల్లవారుజామున సుమలతకు పురిటి నొప్పులు రావడంతో 108కి కాల్ చేయడంతో వారు గ్రామానికి చేరుకొని సుమలతను అంబులెన్స్‌లో ఎక్కించుకున్నట్లు తెలిపారు. సుమారు 5కిలోమీటర్లు అంబులెన్స్ మూవ్ కాగానే పురిటి నొప్పులు అధికం కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్(ఈఎంటీ) చంటి పైలెట్ రాజు సహాయంతో గమనించి అంబులెన్స్‌ని పక్కకు పార్క్ చేసుకొని వాహనంలోనే సాధారణ ప్రసవం చేసినట్లు తెలిపారు. వారికి పండంటి మగబిడ్డ జన్మించినట్లు, తల్లి బిడ్డను భూపాలపల్లి 100పడకల ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు.

## కుటుంబ కలహాలతో మహిళా ఆత్మహత్య

చిట్యాల, మే 31 (ప్రభాతవార్త:



కుటుంబ కలహాలతో మానసిక వేదనకు గురై మండలంలోని ఒంటిప్ప తండ గ్రామానికి చెందిన బానోతు తిరోజ ( 35) అనే మహిళ క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బానోతు తి రోజా తన భర్త రవితో కలిసి తమ్ముడు తిరుపతి వివాహానికి ఈ నెల 28 న వెళ్లినట్లు చెప్పారు. 29 న తన తల్లి గారి గ్రామంలో జరిగే విందుకు హాజరైనట్లు చెప్పారు. అక్కడినుండి భర్త రవి తన స్వగ్రామమైన ఒంటిప్ప తండకు వెళ్లాడని పేర్కొన్నారు. 30న తిరోజ ఇంటికి వెళ్లే సమయానికి భర్త ఇంట్లో లేకపోవడంతో ఆందోళన గురైన తిరోజ భయంతో ఇంట్లో ఉన్న గుర్తు తెలియని క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వైద్యులు ఎంజీఎం కు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తి రోజా మృతి చెందినట్లు చెప్పారు. మృతురాలి సోదరుడు ఇస్లావత్ సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు చీరలు పంపిణీ

**సరస్వతి పుష్కరాలలో పలు సేవలు**

**చేసిన చెమ్మాల సుధీర్ కుమార్**

కాళేశ్వరం, మే 31,(ప్రభాతవార్త



మహాదేవ పూర్ మండలం కాళేశ్వరం గత నెల 15 నుండి 26 వరకు జరిగిన పుష్కరాలకు భారీగా భక్తులు తరలిరావడంతో సరస్వతి ఘాట్ ఆలయ పరిసరాలు తాత్కాలిక బస్ స్టేషన్ ప్రాంతాలలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 12 రోజులపాటు బ్లీచింగ్ సానిటేషన్ చేసినటువంటి కాళేశ్వరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది కి కాళేశ్వరం గ్రామానికి చెందిన మంజునాథ లాడ్జి నిర్వాహకులు చెమ్మాల సుధీర్ కుమార్ గ్రామపంచాయతీలో వీరు చేసిన సేవలను కొనియాడుతూ కార్యదర్శి 14 మంది పారిశుద్ధ్య కార్మికులకు మహిళలకు పట్టుచీరలు పురుషులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు సుధీర్ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులకు మండుటెండల్లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు సరస్వతి పుష్కరాలు విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించిన పలు శాఖల అధికారుల సేవలను వారు కొనియాడారు గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే కార్మికుల కష్టం కృషి ఎంతో అవసరమని అన్నారు కాళేశ్వరం గ్రామానికి సంబంధించిన కార్మికులకు చిన్న చిన్న ఇబ్బందులు ఉంటే వారికి సహాయం చేయడానికి ముందు వరుసలో ఉంటానని అన్నారు పారిశుద్ధ్య కార్మికుల పట్ల సుధీర్ చూపిస్తున్న సేవా బావానికి గ్రామస్తులు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ నేత

భూపాలపల్లి, మే 31, (ప్రభాత వార్త)

జయశంకర్ భూపాలపల్లి జయశంకర్ జిల్లాలోని ఫకీర్ గడ్డ లో శ్రీ భూలక్ష్మీ మ్మ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం బొడ్రాయి కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, బీజేపీ నేతలు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యపాల్ రెడ్డి మాట్లాడుతూ.. భూలక్ష్మీ మ్మ అమ్మవారి ఆశీస్సులతో ఎల్లవేళలా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దొంగల రాజేందర్, సామల మధుసూదన్ రెడ్డి, కోరే సుధాకర్, బుర్ర సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ బండారి చిరంజీవి గారి ఆశయ సాధనకై ఉద్యమించాలి

## ఎం సి పి ఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్

*మే 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

3152025 రోజున హనుమకొండ దామెర మండలం తక్కెల్లపహాడ్ లో అమరజీవి కామ్రేడ్ బండారి చిరంజీవి స్తూప ఎంసీపిఐ(యు) పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అమరజీవి బండారి చిరంజీవి చిత్రపటాన్ని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి ఆవిష్కరించారు అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.బండారు చిరంజీవి స్థూపం నుండి సభ వరకు ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ రెండవ వర్ధంతి సందర్భంగా ఆవిష్కరణ సభ చిరంజీవి ఇంటి ఆవరణలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ....... బండారి చిరంజీవి మలిదశ తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జిల్లా జేఏసీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి వరంగల్ జిల్లా కో కన్వీనర్ గా పనిచేశారు. ఆర్ట్స్ కళాశాల కేంద్రంగా చేసుకొని మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంలో అలుపెరగని పోరాటాలు నిర్వహించారు. విద్యార్థి ఉద్యమాలలో,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో అరెస్టులు లాంటిదెబ్బలు లెక్కచేయకుండా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. 2019 సంవత్సరంలో మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) (యు) పార్టీలో చేరి పార్టీ సభ్యత్వం పొంది పార్టీ అనుబంధ ప్రజా సంఘమైన అఖిల భారత ప్రజాతంత విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్డీఎస్) లో చేరి రాష్ట్ర సహాయ కార్యదర్శి గా హనుమకొండ జిల్లా కార్యదర్శి బాధ్యతలు చేపట్టి జిల్లా కేంద్రంగా చేసుకొని విద్యార్థుల పక్షాన్ని నిలబడి అనేక పోరాటాలు చేసి ఫలితాలు విద్యార్థులకు అందించేలా కృషి చేశారు. ఎంసిపిఐ(యు) పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడిగా మరియు దామెర మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూ కరోనా సైతం లెక్కచేయకుండా అభాగ్యులకు అండగా నిలిచారు. గూడు లేని పేద ప్రజల కోసం భూ పోరాటాలు చేశారు, తక్కెలపహాడ్ గ్రామ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తూ గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడ్డాడు అమరజీవి కామ్రేడ్ బండారి చిరంజీవి. ఈ దేశంలో దోపిడీ లేని, అసమానతలు లేని సమ సమాజం రావాలని నవ సమాజం ఏర్పడాలని కార్మిక కర్షక కూలి రాజ్యం ఏర్పడాలని మనువాద అగ్రవర్ణ ఆధిప వ్యవస్థ లో ఎలాంటి కుల వ్యత్యాసాలు, వర్గ వ్యత్యాసాలు లేని వర్గ రహిత, కుల రహిత సమ సమాజ నిర్మాణం కావాలని అహర్నిశలు పరితపించి పోరాటాలు చేశారు. నీతి నిజాయితీకి నిలువెత్తు రూపంలో నిలుస్తూ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి పోరాడిన బండారు చిరంజీవి కి ఇవే మా ఘనమైన నివాళులు అని వారు అన్నారు. ఈ ఆవిష్కరణ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనే కుమారస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పెద్దారపు రమేష్, మంద రవి, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంస రెడ్డి, ములుగు జిల్లా కార్యదర్శి గుండె బోయిన చంద్రయ్య, అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర రాజిరెడ్డి, కుసుంబా బాబూరావు, జిల్లా కమిటీ సభ్యులు ఒక్కల కిషన్, ప్రభాకర్ రావు, మొగిలి శ్రీనివాసరావు, రాజసాహెబ్, కొత్తకొండ రాజమౌళి, ఐత నగేష్, అప్పనపురి నర్సయ్య, మాలి ప్రభాకర్, ఎండి ఇస్మాయిల్ గారు, లక్కిడి దేవేందర్ రెడ్డి, కొత్తపల్లి చిరంజీవి, ఉడుతల గణేష్ అన్నబోయిన ప్రేమలత, మట్టెడ మొగిలి, బిక్షపతి, సారా కిషన్, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని చిరంజీవి గారి చిత్రపటానికి, పూలు వేసి నివాళులర్పించారు.




# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మెడలు వంచుదాం

## ఉద్యమాలతో కార్మికుల హక్కులు సాధించుకుందాం

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

*మే 31, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

కార్మికుల సంక్షేమాన్ని కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు. బి ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మండి పడ్డారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.కార్మిక మాసోత్సవాల్లో భాగంగా బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతివనం ఏకశిలా పార్కు వద్ద వివిధ కార్మిక సంఘాలతో కలిసి దాస్యం వినయ్ భాస్కర్ నేతృత్వంలో ధర్నా కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు చెరిగారు. కార్మికులు ఎదుర్కొంటోన్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలన్న ఉద్దేశంతోనే ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వేలాది మంది చిరు వ్యాపారుల కుటుంబాలను మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వేధించడాన్ని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారుల రక్షణ కోసం నాడు చట్టం తెచ్చేలా భారత రాష్ట్ర సమితి ఎంపీలు ఒత్తిడి తెచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ పాలనలో మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ పాలనలో వీధి వ్యాపారులకు అనేక రుణాలను, వెండింగ్ జోన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు తెచ్చిన 2014 చిరు వ్యాపారుల రక్షణ చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, వరంగల్ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక మంత్రిని కూడా నియమించకుండా ఏడాదిన్నర పాలన సాగించేసిందంటేనే కార్మికులపై వారికున్న చిత్తశుద్ధి అర్థం అవుతోందన్నారు. కార్మికులకు ఏమీ చేయని కాంగ్రెస్... భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను మాత్రం మళ్లించేసి కార్మికులను ముంచిందని మండిపడ్డారు. అసంఘటిత, సంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక,ఆర్థిక భద్రతలు కల్పించడంతో పాటు వారికి ఇఎస్ఐ సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి కేసీయార్ కార్మిక భవన్ కోసం కేటాయించిన 2600గజాల స్థలంలో కార్మిక భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సూచించారు. బీడీకార్మికుల పింఛను విధానంలో 2014 అనే కటాఫ్ ను ఎత్తివేయాలన్నారు. స్కీమ్ వర్కర్లకు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు 26వేల రూపాయల పింఛను అందించాలన్నారు. జూన్ 9న దేశ వ్యాప్తంగా జరుగుతోన్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ ఒక్క కార్మిక సంఘం..ప్రతీ కార్మికుడూ పాల్గొని దాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. పోరాటాలతోనే మన హక్కులు సాధించుకోగలం.. ఉద్యమాలతోనే నిరంకుశ ప్రభుత్వాల మెడలు వంచగలం అని వినయ్ భాస్కర్ ఉద్వేగ పూరితంగా పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై రక రకాల ఉద్యమాలతో దూసుకుపోదామని ఆయన అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు సంవత్సరానికి 12,000 రూపాయల నగదును భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, కార్యక్రమ కన్వీనర్ నాయిని రవి, ఎంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ,రవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,జయరాం, తేలు సారంగపాణి,రఘుపతి రెడ్డి, శివకుమార్, కాటపురపు రాజు, రాజారపు రాజు, బిక్షపతి, రఘు, కృష్ణ, రాజు, ఎండి ఇస్మాయిల్, గుంజ స్వామి, కొండయ్య రవి, మా తెలంగాణ ఆటో యూనియన్ నాయకులు ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నాయకులు భవన నిర్మాణ రంగ 14 రంగాల నాయకులు చిరు వ్యాపారులు, పెద్ద ఎత్తున కార్మిక నాయకులు కార్మికులు హాజరయ్యారు.






# స్కిల్ స్టార్స్ పాఠశాలలో ఉపాధ్యాయయుల ఐదు రోజుల వృత్యంతర శిక్షణ ముగింపు

*ప్రభాతవార్త (విద్యా విభాగం) హనుమకొండ మే 31 :*

స్థానిక స్కిల్ స్టార్స్ స్కూల్, హన్మకొండ లో తెలుగు ,హిందీ , భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, ఉర్దూ, విషయ ఉపాధ్యాయులకు మూడవ దశ శిక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం ముగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్,




మాదకద్రవ్యాల నిరోధము , షీ టీమ్స్, సైబర్ క్రైమ్స్, లైఫ్ స్కిల్స్ ,మోటివేషనల్ క్లాసెస్ ,పద్య వైభవం, లాంటి అంశాల పట్ల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ ముగింపు సమావేశానికి నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాలకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు.తనను ఎమ్మెల్సీగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు మరియు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం చేపట్టిందని ఉపాధ్యాయులు ఈ శిక్షణ ద్వారా నైపుణ్యాలు పెంపొందించుకొని బోధనలను మెరుగుపరుచుకోవాలని మరియు ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలని, పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ శ్రీ ఎ.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయు లందరూ శిక్షణనుసద్వినియోగ పరచాలని,విద్యార్థుల్లో అభ్యసన ఫలితాలు సాధింప చేయాలని కోరారు.ఈ శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన ఉపాధ్యాయులకు మరియు ఉత్తమ పార్టిసిపెంట్స్ కి సన్మానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జిలుగా హెడ్మాస్టర్ విజయమోహన్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హోరాహోరీగా సాగిన బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

## మ్యాచ్ వీక్షిస్తూ పరవశించిన క్రీడాకారులు క్రీడాభిమానులు

## యంగ్ స్టార్స్ హనుమకొండ వరంగల్ జిల్లా జట్ల మధ్య సాగిన హోరాహోరీ మ్యాచ్

*ప్రభాతవార్త సుబేదారి:*

శనివారం రోజు భూపాల్ పల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో భూపాల్ పల్లి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 20 జట్లు పాల్గొన్నాయి అందులో సాయంకాలం లీగ్ మ్యాచ్ లో భాగంగా యంగ్ స్టార్ హన్మకొండ వరంగల్ జిల్లా జట్ల మధ్య సాగిన లీగ్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది ఈ మ్యాచ్ ని చూడడానికి విచ్చేసిన ప్రేక్షకులు మంత్రముగ్ధులై ఆటను వీక్షి స్తూ పరవశించిపోయారు హోరాహోరీగా సాగిన మొదటి సెట్లో యంగ్ స్టార్ హన్మకొండ రెండో సెట్ లో వరంగల్ జిల్లా జట్లు విజేతగా నిలిచాయి తుది ఫలితం కోసం ప్రేక్షకులు రేపు ఉదయం వరకు వీక్షి చే పరిస్థితులు నెలకొన్నాయి భూపాల్ పల్లి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా కు చెందిన వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు క్రీడాభిమానులు ప్రేక్షకులు తరలివచ్చి ఈ టోర్నమెంటును విజయవంతం చేసే దిశగా కొనసాగుతున్నది తుది పంపురా ఫలితాలు ఆదివారం రోజు వెల్లడించే అవకాశం ఉంది



# జూన్ 6 నుంచి బడిబాట కార్యక్రమం

## షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ

ములుగు, మే 31, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతం పెంచేందుకుజూన్ 6వ తేదీ నుంచి బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు తెలంగాణ విద్యాశాఖ బడిబట్ట షెడ్యూల్ ను ఇటీవల విడుదల చేసింది. జూన్ 6వ తేదీన గ్రామసభ నిర్వహణ 7వ తేదీన బడి పిల్లల గుర్తింపు ఎనిమిదో తేదీ నుండి 10 వరకు కరపత్రాలతో ఇంటింట ప్రచారం అంగన్వాడి కేంద్రాల సందర్శన, డ్రాప్ అవుట్ పిల్లలకు గుర్తింపు, ప్రత్యేక అవసరాలు పిల్లలకు గుర్తింపు భవిత కేంద్రాల్లో చేర్పించడం, జూన్ 11వ తేదీన 6 నుండి 10 వరకు నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష, 12వ తేదీన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు ప్రజాప్రతినిధులతో ప్రారంభం, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు అందించడం, 13వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం బాలల సభ, 16వ తేదీన ఎఫ్ఎల్ఎన్ మరియు లిప్ దినోత్సవం నిర్వహణ, 17వ తేదీన విలీన విద్య, బాలిక విద్య దినోత్సవం నిర్వహణ, 18వ తేదీన క్లాస్ రూమ్ లో డిజిటల్ ఎడ్యుకేషన్, ప్లాంటేషన్, 19వ తేదీన బడిబాట ముగింపు సందర్భంగా క్రీడా పోటీల నిర్వహణ చేయనున్నారు.

# ఉద్యోగ విరమణ చేసిన ఎంపీడీవో

గోవిందరావుపేట ప్రభాతవార్త.



గోవిందరావుపేట మండలంలోని చల్వాయి, 163 వ జాతీయ రహదారి పక్కన పి.ఎస్.ఆర్. గార్డెన్లో మండల అభివృద్ధి అధికారిగా పనిచేసే ఉద్యోగ విరమణ పొందిన గార్ల జోవహర్ రెడ్డి ని పలువురు ఉద్యోగులు, నాయకులు శనివారం ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్, సంపత్ రావు పదవి విరమణ చేసిన గార్ల జోవహర్ రెడ్డి దంపతులను శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంయం,పి,ఓ, సుపర్ డెంట్,సిబ్బంది,18 గ్రామ పంచాయతీల సెక్రటరీలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, పదవి విరమణ చేసిన గార్ల జోవహర్ రెడ్డి దంపతులను శాలువా కప్పి సన్మానించారు. పలువురు ప్రసంగిస్తూ విధి నిర్వహణలో మండలంలో అభివృద్ధి చూపిన ఆయన గురించిపలువురు ప్రశంసించారు.

# మల్లంపల్లి మండలానికి జగదీష్ అన్న పేరుమాట నిలబెట్టుకున్న మంత్రి సీతక్క

## మల్లంపల్లి మండల సాధన సమితి

ములుగు, మే 31, ప్రభాతవార్త :



నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలాన్ని జెడి మల్లంపల్లిగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ప్రత్యేక చొరవతోనే మల్లంపల్లి మండలం మరియు జేడీ మండలం ఏర్పాటు అనేది జరిగిందని మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలియజేశారు. దశాబ్దాల కల కోసం మల్లంపల్లి మండల సాధన సమితి ఏర్పాటు చేసుకొని ఉద్యమాలకు చేస్తున్న మల్లంపల్లి మండల పరిధి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా స్థానిక నాయకుడు గతంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా జడ్పీ చైర్మన్ గా వ్యవహరించిన కుసుమ జగదీశ్వర్ బి ఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకుడు అయినప్పటికీ తన గొప్ప మనసుతో జెడి పేరు మీదుగా మల్లంపెల్లిని మండలం చేయడం హర్షించదగ్గ గొప్ప విషయమని సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు అన్నారు. అలాగే మండల పరిధి ప్రజలంతా పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేస్తున్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రాథమిక విద్యకు గొడ్డలి పెట్టు..

## ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు విరమించుకోవాలి..

## డీటీఎఫ్ జయశంకర్

## భూపాల్ పల్లి జిల్లా శాఖ డిమాండ్..

మహాముత్తారం, మే 31, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి జిల్లా కలెక్టర్లకు అధికారమిస్తూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాల్పల్లి జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చిలువేరు అశోక్ , అయిత తిరుపతిలు శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే, మరోవైపు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య కుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడమేమిటని ప్రశ్నించారు. వేసవి కాలమంతా ఉపాధ్యాయులకు, అధికారులకు శిక్షణ మరియు బడిబాట పేరుమీద అనేక కార్యక్రమాలు చేపడుతూనే మరొకవైపు పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో టీచర్లను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడం ద్వారా ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలలపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండాలని చాలా కాలంగా ఉపాధ్యాయ సంఘాలు, విద్యావేత్తలు, మేధావులు డిమాండ్ చేస్తున్నప్పటికీ, అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం సరికాదని అన్నారు. సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా, పదిమంది విద్యార్థులకు ఒకే ఉపాద్యాయుడు అదేవిధంగా 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉండాలనడం పూర్తిగా అశాస్త్రీయం అసంబద్ధం అన్నారు. ఒకటి నుంచి 5వ తరగతులకు 18 సబ్జెక్టులు, 60 మంది విద్యార్థులు ఉంటే ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన సరైన రీతిలో చేయగలుగుతారని ప్రశ్నించారు. ఈ చర్యలన్నీ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటుకు అప్పగించే విధానాలే తప్ప మరొకటి కాదాన్నారు. అదే ప్రైవేటు పాఠశాలల్లో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, ఒక తరగతి గది ఉండటం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు వైపు మొగ్గు చూపించడం జరుగుతున్నదన్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి ఒక ఉపాధ్యాయుడు, ప్రతి తరగతికి ఒక గది ఉండేలాగా చూస్తూ వీటికి విరుద్ధంగా విడుదల చేసినటువంటి ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని లేకపోతే ఉద్యమ కార్యక్రమం చేపడతామని తెలియజేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాలకు ఈ నియమం వర్తింపజేస్తే ప్రాథమిక విద్య పూర్తిగా నిర్వీర్యం అవుతుందన్నారు. ఉన్నత పాఠశాలలో కూడా సెక్షన్ ల వారిగా ఉపాధ్యాయుల సంఖ్య నిర్ణయించాలని, భాషా ఉపాధ్యాయులను కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా సెక్షన్ ల ప్రకారం చూడాలన్నారు. ఈ చర్యలతో పాటుగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి, విద్యారంగానికి బడ్జెట్ పెంచి అవసరమైన మేరకు ఉపాధ్యాయుల నియామకం, మోలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# గీతకార్మికుడికి తీవ్ర గాయాలు

పర్వతగిరి, మే 31, ప్రభాతవార్త

గీతకార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని జమలాపురం గ్రామంలో శనివారం నెలకొంది. గ్రామానికి చెందిన దొడ్డు సంపత్ అనే గీత కార్మికుడు వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద జారిపడి తీవ్రంగా గాయపడి అతని కాలు నడుము విరగగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాల్సిందిగా జమలాపురం గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బాల్య మల్లేషంగౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాల్య వెంకట్‌రాజ్‌గౌడ్, కారింగుల అరవింద్‌గౌడ్, దొడ్డు నాగరాజుగౌడ్ డిమాండ్ చేశారు.



# ములుగు వార్త

# పొగాకు ఉత్పత్తులు సేవించరాదు

ములుగు, మే 31, ప్రభాతవార్త :




జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యర్యంలో తేదీ 31వ, రోజున ములుగు జిల్లా బస్టాండ్ ఆవరణలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ పొగాకు సేవించడం వలన అనారోగ్యం బారిన పడతారని, ముఖ్యంగా యువత పొగాకు ఉత్పత్తులను మానివేయాలని, పొగాకు నమలడం ద్వారా క్యాన్సర్ రావడానికి ఒక కారణమని, పొగాకు కు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్ మరియు న్యాయవాది కొండి రవీందర్, బస్టాండ్ కంట్రోలర్ మరియు ప్రజలు, ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ మండలంలోసరిహద్దుల సమస్యలు పరిష్కరించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు

## సిపిఐ జిల్లా నాయకులు జంపాల రవీందర్, అంజద్ పాషా

ములుగు, మే 31, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన అత్యవసర సమావేశం లో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జునరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించిన ములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప) మండలంలో కూడా సరిహద్దుల సమస్యలు, పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదు అన్నారు ఇక దేశ మంతటా ఎలా పరిష్కరిస్తారు. అన్నారు, కనుక వెంటనే భూమి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల విషయం లో కూడా పారదర్శకంగా ఉండే విధంగా ప్రతీ పేదవాడికి ఇండ్లు అందించాలని సూచించారు. అలాగే మావోయిస్టుల ఏరివేతను ఆపివేసి చర్చలు జరుపాలని నక్సలైట్లు ఉగ్రవాదులు కాదు అన్నారు. ఆర్థిక, సామాజిక అంశంగా చూడాలి వారు పోరాడేది అందరూ సమానత్వంగా ఉండాలని కోరుకుంటారు అన్నారు. కనుక వెంటనే చర్చలు జరుపాలని ప్రభుత్వాన్ని కోరారు, రైతు భరోసా, రైతు ఋణమాఫీ కూడా పూర్తిగా అమలు కావడం లేదు అన్నారు. మంత్రులు అధికారులు చెప్పే వాటికీ చేసేవాటికి పొంతన లేదు అన్నారు. కనుక పాలకులు, అధికారులు వెంటనే పై అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యండి అంజథ్ పాష, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

**టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు**

**ములుగు జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య**

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం:*

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార జాత కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసం సాంబశివరావు శనివారం జెండా ఊపి ప్రారంభించారు. బడిబాట ప్రచార జాత కార్యక్రమము సందర్భంగా ఏటూరునాగారం పట్టణంలో వాడవాడలా , రామన్నగూడెం, పాప్క పూర్,భూటారం ,మరియు ఎక్కే ల గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని, ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని, సుశిక్షి తులైన అర్హత మరియు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, డిజిటల్ క్లాసులు, ఉచిత పాఠ్య పుస్తకాలు బట్టలు, నోట్ బుక్స్ ప్రభుత్వమే, పంపిణీచేస్తుందని, మధ్యాహ్నం భోజనం కూడా లభిస్తుందని కావున తల్లిదండ్రులు మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది. ములుగు జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అనేది ఉపాధ్యాయుల హక్కులకే కాకుండా ప్రభుత్వ పాఠశాల సంక్షేమానికి కూడా పనిచేస్తుందని, తల్లిదండ్రులు, మేధావులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ములుకాల వెంకటస్వామి, ఏటూరునాగారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పత్రి కిరణ్ పోడెం ప్రసాద్ మంగపేట మండల అధ్యక్షులు గుండం పురుషోత్తం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి సిపిఎం నాయకులు ఎండి దావూదు, ఉపాధ్యాయులు వేణు,నాగేశ్వరరావు, నర్సయ్య, చిట్టిబాబు, మధుసూదన్,వంశి తదితరులు పాల్గొన్నారు.




## గోగుపల్లి లో బీరప్ప విగ్రహం ఏర్పాటు

**గంగా బోనంతో జంపన్న వాగుకు బయలుదేరిన పూజారులు**

**ఎస్ఐ తాజుద్దీన్ కు పూజారుల ఘన స్వాగతం**

*ఏటూరునాగారం రూరల్,మే 31,ప్రభాత వార్త :*



మండలంలోని గోగుపల్లి గ్రామంలో శుక్రవారం బీరప్ప విగ్రహాన్ని కురుమ సంప్రదాయంగా ఘనంగా ప్రతిష్టించారు. నెల రోజుల క్రితమే గ్రామంలో నూతన ఆలయాన్ని నిర్మించారు. రెండు రోజుల నుండి విగ్రహ ఏర్పాటుకు 32 మంది కురుమ పూజారులు ప్రత్యేక పూజలు చేస్తూ విగ్రహ ప్రతిష్టాపనకు సన్నాహాలు చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్టాపన కోసం కురుమ కులస్తులందరూ వారం రోజుల నుండి ఉపవాసాలు చేస్తూ విగ్రహానికి శాంతి పూజలు చేశారు. అనంతరం జంపన్న వాగులో జలవాసంలో ఉన్న బీరప్ప విగ్రహాన్ని తీసుకురావడానికి పూజారులు డప్పు వాయిద్యాలతో కత్తులతో నృత్యాలు చేస్తూ గంగ బోనంతో జంపన్న వాగుకు బయలుదేరారు. బందోబస్తు దృష్ట్యా ఎస్ఐ తాజుద్దీన్ అక్కడికి చేరుకోగా గ్రామస్తులు పూజారులు ఎస్సై కి ఘనంగా స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించారు. శాంతియుతంగా పండుగలు చేసుకోవాలని ఎస్ఐ వారికి సూచించారు. అనంతరం విగ్రహాన్ని తీసుకొచ్చి ప్రతిష్టించారు. మరో ఐదు రోజులపాటు కుర్మా సంప్రదాయం అనుసరించి బీరప్ప పెద్ద పండుగను జరుపుకోనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి పెద్ద గుడు గుంట్ల మల్లయ్య, సారి కురుమ దొడ్డ సత్యం, పూజారి ఎలుక పెల్లి శ్రీను, ఆలయ కమిటీ మెంబర్లు బెల్లం రాజు, ఏనుగుల రమేష్, కామల్ల కుమార్, దొడ్డి సమ్మయ్య, ఏనుగుల మహేష్, గుడుగుంట్ల భీమయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైదాన ప్రాంత నాయకుల వివక్షత ఏజెన్సీ ప్రాంత కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాలి

**బిజెపి దళిత మోర్చా అధికార ప్రతినిధి జాడి రామరాజు**

*ఏటూరునాగారం రూరల్,మే 31ప్రభాత వార్త :*



31 మే శనివారం రోజున కన్నాయిగూడెం మండల కేంద్రం లోని బుట్టాయిగూడెం గ్రామపంచాయితీ పరిధిలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత మాట్లాడుతూ మైదాన ప్రాంత నాయకులు ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలపై వివక్షత ఎలా చూపెడుతున్నారో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు తెలుసుకుంటే మంచిదాని అన్నారు. అదేవిదంగా నాటి నుండి నేటి వరకు ఎవ్వరు అధికారంలో ఉన్నా మైదాన ప్రాంతం అభివృద్ధి ఏజెన్సీ ప్రాంతం ఎడారిగా మారుతూనే ఉన్నది. ఉదాహరణకు ఏజెన్సీ ప్రాంతం లో దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్లు పారేది నాడు ఎమ్మెల్యే నేడు మంత్రి మండలం లో అవునో కాదో కాంగ్రెస్ పార్టీ నాయకులే చెప్పాలి. అదేవిదంగా ఏటూరునాగారం బస్సు డిపో గురించి 35సంత్సరాల ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల చిరకాల కోరిక కాని, గోదావరి వరదలకు ఏరియా సర్వేకు నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ఏటూరునాగారం ఐటీడీఏ సమావేశంలో బస్సు డిపో ఎక్కడ కావాలి, మున్సపాల్టీ ఎక్కడ కావాలని అడిగితే, నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి ములుగు బస్సు డిపో కావాలి ములుగు మున్సిపాల్టీ కావాలని సీఎం తో ఒప్పించి ప్రకటించుకుంటే నాడు కాంగ్రెస్ తెరాస నాయకులు పట్టించు కున్నా చరిత్ర లేదని అన్నారు. అదేవిదంగా ములుగు జనాభా 13000వేలు ఉంటే మున్సిపాలిటీ ప్రకటన చేసినప్పుడు, 20800 వందల జనాభా ఉన్న ఏటూరునాగారం ను మున్సిపాలిటీ గా ఎందుకు ప్రకటన చెయ్యలేదో కాంగ్రెస్ తెరాస నాయకులు అర్థం చేసుకొని మన ప్రాంత అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలే లక్ష్యాంగా పోరాటం చెయ్యడం కోసం ముందుకు రావాలని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత అన్నారు.

## పద్మశాలీ ప్రముఖులకు ఘనసన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, మే31 :*

మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలీభవన్‌లో అహల్యాబాయ్ హోల్కర్ 300వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పినపాక నియోజకవర్గ ఉత్సవకమిటీ కన్వీనర్ బోగే చందర్‌రావు ఆధ్వర్యంలో పద్మశాలీ ప్రముఖులను ఘనంగా సన్మానించినట్లు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, మండల అధ్యక్షులు పట్టా భిక్షపతి, పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మీసాల దుర్గారావు, కుంజా రామకృష్ణ, ఎంఎం.రాజు, వై.రాంచంద్రయ్య, పద్మశాలీసంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సమ్మయ్య, కోటా శ్రీనివాస్, మహేశ్వరం రమేష్, కుర్రి నర్సింహారావు, మేరుగు రవీందర్, అనిల్‌కుమార్, సిరిపురం కోటేశ్వరరావు, వెంకన్న, కొర్వి బసవయ్య, బొమ్మ రామకోటయ్య, శంకరయ్య, కోటా రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నకిలి విత్తనాలు మార్కెట్‌లోకి రాకుండా అరికట్టాలి

*గార్ల, మే31 ప్రభాతవార్త:*




ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున బహిరంగ మార్కెట్‌లోకి నకిలివిత్తనాలు రాకుండా గట్టి చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ సక్రు డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తు శనివారం రైతుకూలిసంఘం ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నాణ్యమైన విత్తనాలను, ఎరువులు, పురుగుమందులు బహిరంగ మార్కెట్‌లో సరిపడ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఎస్సి, ఎస్టి రైతులకు విత్తనాలను ఉచితంగా, మిగితా రైతులకు 50శాతం రాయితీపై అందించాలన్నారు. ఒకేదఫాలో రుణాలను మాఫి చేసి ఎటువంటి నిబంధనలు లేకుండా కొత్తరుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కన్నాయిగూడెం రైతులకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు మాళోత్ మాన్య, గౌనిమల్లేషం, సిహెచ్ గణేష్, కుషిని బాబురావు, గోళ్ళ మాధవరావు, పాలెపు వెంకటేశ్వర్లు, బొమ్మగంటి రాధ, భారతి, రాజరత్నం, లక్ష్మీ, కుమారి, సుధాకర్, యాకయ్య, కొండలరావు, వెంకన్న, భద్రువు, తదితరులున్నారు.

## పదవీవిరమణ సన్మానోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, మే31 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రి డీవైసీఎంవో డాక్టర్ సీహెచ్.మేరీకుమారి పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా అధికారులు, ఆస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో పదవీవిరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతులమీదుగా డీవైసీఎంవో డాక్టర్ సీహెచ్.మేరీకుమారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవీవిరమణ పొందిన డాక్టర్ మేరీ కుమారి శేషజీవితం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవాఅధ్యక్షురాలు దుర్గం సుమతి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, సెక్యూరిటీ అధికారి కె.శ్రీనివాస్, డీవైసీఎంవో ఎం.జ్యోతీర్మయి, డాక్టర్ శేషగిరిరావు, డాక్టర్ సురేష్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ వెంకటరమణయ్య, డాక్టర్ సులోచనారాణి, డాక్టర్ మణి, డాక్టర్ బీఎస్‌కే.సులోచనాబెనర్జీ, డాక్టర్ ఇన్నయ్య, సీఎంవోఏఐ జనరల్ సెక్రెటరీ మదన్‌నాయక్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

*గార్ల, మే31 ప్రభాతవార్త:*



రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్య నోడల్ అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం మండల పరిధి ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి అభివృద్ధిపై వైద్యసిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పలుతీర్మాణాలు చేసి ఆమోదించడం జరిగింది. ఈసందర్భంగా వైద్యులు డాక్టర్ రాజ్‌కుమారన జాదవ్ మాట్లాడుతు ఆసుపత్రి అన్ని విధాల అభివృద్ధి జరిగితే రోగులకు నాణ్యమైన అందించడం జరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ఇంటిపరిసరాల పరిశుభ్రతలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల గ్రామప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నిత్యం అందుబాటులో ఉంటు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మంగమ్మ, తహశీల్దార్ శారధ, తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీరాంనాయక్, ముల్కనూరు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, యుడిసి కుమార్, శ్రీహరి, విజయలక్ష్మీ, ఫార్మాసిస్ట్ శ్రీదేవి, వెంకటేశ్వర్లు, అనిత, జ్యోతి, తదితరులున్నారు.

# మొలకెత్తిన ధాన్యం...అన్నదాతలో దైన్యం... !!

**కళ్ళంలో ఆరబోసిన ధాన్యం**
**తడిసి ముద్దయి మొలకెత్తిన వైనం**
**ఏడెకరాల వరి పంట అమ్మకంలో**
**రైతు తంటాలు**
**సమయానికి పెట్టని కాంటాలు**
**ఆరుగాలం కష్టానికి కన్నీరే**
**మిగిలిందని వేదన**
**తడిసిన ధాన్యాన్ని ఎలా**
**అమ్మాలంటు రోదన**



తాడ్వాయి ప్రభాతవార్త,మే31

కమ్మిన కారు మబ్బుల అకాల వర్షాలతో అన్నదాత దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయానికి అకాల జడివానలతో కల్లాల్లో ధాన్యం నీట మునిగి అత్యంత దయనీయ పరిస్థితులలో ఉంది.ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో తన రెక్కల కష్టాన్ని నమ్ముకున్న కష్టజీవులకి ఈ అకాల వర్షాలతో పూడ్చలేని నష్టం జరిగింది. ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారు.రామేల్ల లాలయ్య, కాటాపురం.తాడ్వాయి మండలం కాటాపురం కు చెందిన రామేల్ల లాలయ్య అనే రైతు తన ఏడెకరాలలో పండిన వరి పంట నూర్పిడి చేసి సుమారు నెల రోజులు దాటింది.కొనుగోలు కేంద్రంకు తరలించే స్థోమత లేక పొలంలోనే కళ్ళం చేసి పండించిన వారి ధాన్యాన్ని అక్కడే ఆరబోసుకున్నాడు. ధాన్యం కొనుగోలు చేయమని అధికారులను వేడుకున్నా కొనుగోలు చేయడం లేదని కన్నీటి పర్యంతమయ్యాడు.గడచిన వారం రోజులుగాఆకాలవర్షాలు కురుస్తున్నాయి. అకాల వర్షాలకు వచ్చిన వర్షపు నీరంతా ధాన్యపు రాశుల చుట్టూ వరదలై పారింది.ధాన్యం ఆరబోసిన కల్లాల వద్దకు రామెల్ల పెద్దలాలయ్య తన భార్యతో కలిసి వెల్లిచూడగా ధాన్యం మొత్తం వర్షం నీటితో నిండి ఉందని, వెంటనే ఆ నీరు ధాన్యపు రాశుల నుండి పోయె విదంగా కాలువ తీశామని తెలిపాడు. అయినప్పటికి అప్పటికే తడిసిన ధాన్యం క్రమేపి మొలకెత్తిందని గుండెలు బాదుకుంటూ కన్నీటిపర్యంతం అయ్యాడు.అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వేరు చేసిన,మిగిలిన ధాన్యం కొనుగోలు చేయడంలో అధికారులు జాప్యం చేశారని ఆరోపించారు.ఇప్పటికైన దాన్యాన్ని కొనుగోలు చేసి తనను ఆదుకోకుంటే తనకు,తన కుటుంబానికి ఆత్మహత్యే శరణ్యమని రైతు లాలయ్య ఆందోళన చెందుతున్నాడు.దేశానికి అన్నం పెట్టె రైతును ఏడిపించిన ఏ అదికారికైన మా ఉసురు తగులుతుందన్నారు.జిల్లా అదికారులు స్పందించి కాటాపురంలోని బెస్తగుంపుకు చెందిన తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నాడు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసెవిధంగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పలుగ్రామాల రైతులుకోరుతున్నారు. మండలంలో మిగతా రైతుల పరిస్థితి కూడ ఇదేవిధంగా ఉందంటున్నారు.కాయకష్టంచేసి వరి పంటవేస్తె వర్షానికి ధాన్యం తడిసి మొలకవచ్చిందని, అదికారుల దృష్టికి తీసుకెల్లితె తనమొర ఆలకించలేదని రామెల్ల పెద్ద లాలయ్య బోరునవిలపించాడు. ధాన్యం పరిశీలన చేసి కొనుగోలుకు చర్యలు...అకాల వర్షాలకు తడిసిన రామెల్ల పెద్ద లాలయ్య ధాన్యం అంశంపై ఎఓ రవి,ఆర్ఐ సాంబయ్య ను ప్రభాతవార్త చరవాణిలో వివరణ అడిగింది.ధాన్యం వర్షానికి తడిసి మొలకెత్తినట్లు రైతు తమ దృష్టికి తెచ్చారని,తాము శనివారం వెల్లి ధాన్యాన్ని పరిశీలించామని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా మిల్లర్లతో మాట్లాడినామని ఏఓ,ఆర్ఐ చరవాణిలో తెలిపారు.అంతేకాకుండా కాటాపురం, గంగారం, దామెరవాయి ప్రాంతాలలో ఉన్న ధాన్యం కల్లాలను సందర్శించి, ఆ ధాన్యాన్ని పరిశీలించి, రైతులు,కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో మాట్లాడినట్లు తెలిపారు.

# నిత్యం ప్రజల కోసమే సంజీవ్‌నాయక్

**-మాట ఇస్తే పని అయ్యేవరకు వారి వెంటే**

**- ఆ నాయకుడే సంజీవ్‌నాయక్**



బయ్యారం,మే31,ప్రభాతవార్త:

నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజాసేవకే తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసే బిఆర్ఎస్ నాయకుడు సంజీవ్‌నాయక్. ప్రజల కోసం కష్టపడడం, పదవుల కోసం కాకుండా నమ్మిన సిద్దాంతం కోసం, ఇచ్చిన మాట నిలుపుకోవడం కోసం ఆయన పడే కష్టం అమోఘం అని అభిమానులు చెబుతుంటారు. సంజీవ్‌నాయక్ 2006లో సర్పంచ్‌గా ఎన్నిక కావడంతో తన రాజకీయ జీవితం ప్రారంభమైంది. 2019లో టిఆర్ఎస్ పార్టీ నుండి చెవ్వేంలా మండలం నుండి జెడ్పిటిసిగా ఎన్నికైయ్యారు. అంతకుముందు 2013లో తెలంగాణ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్‌ను స్థాపించారు. ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా 2010 నుండి 2014వరకు పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో స్వామిగౌడ్, కోదండరాం వంటి ఉద్యమ నాయకులతో కలసి పనిచేశ్శారు. ఆ తర్వాత తెలంగాణలో గిరిజనుల పోడుభూములకు పట్టాలు ఇప్పించడం కోసం విశేష కృషిచేశారు. సంజీవ్‌నాయక్ పోరాట ఫలితంగా గిరిజనులకు పోడు పట్టాలు మంజూరైయ్యాయి. జీవో నెంబర్ 33ద్వారా గిరిజనలకు 10శాతం రిజర్వేషన్ కోసం కృషిచేసి ప్రభుత్వం ద్వారా ప్రకటన చేయించారు. తెలంగాణలో గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయడం కోసం కృషిచేసి సాదించారు. గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా సంజీవ్‌నాయక్ కృషిచేశారు. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు సహాయ సహకారాలతో సాదించారు. ఎన్నో అభివృద్ధి పనులు చేసిన నాయకునిగా గుర్తింపు పొందారు. తెలంగాణ ఉద్యమకాలంలో పాత నల్గొండ జిల్లాలో ముందువరుసలో నిలబడి ఉద్యమించారు. ఆ తర్వాత బిఆర్ఎస్‌లో చేరిన ఆయన తన పనితీరుతో కేసీఆర్ ప్రశంసలు అందుకున్నారు. ఆయన నడక మంచివైపు, ఆయన ఓర్పు మార్పువైపు, పేద ప్రజల గుండెచప్పుడు, న్యాయం కోసం, నిజం కోసం జీవితాంతం నిక్కచ్చిగా పోరాడి రాజకీయాల్లో చురుకుగా ఉంటూ ప్రజాసేవలో ఎప్పుడు ముందుంచి తన చివరి శ్వాసవరకు ప్రజల సంక్షేమం కోసం కృషిచేసే నాయకుడే సంజీవ్‌నాయక్.

# ఉద్యోగులు సేవాభావంతో పనిచేయాలి

మహబూబాబాద్ టౌన్,మే31,ప్రభాతవార్త:

ఉద్యోగులు సేవాభావంతో విధులు నిర్వహించినప్పుడే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని మున్సిపల్ మేనేజర్ జి.శ్రీనివాసరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన శ్రీరాం శివరావు శనివారం పదవీవిరమణ పొందగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి అతన్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగంలో ప్రతి ఉద్యోగి ముందుచూపుతో ఆన్‌లైన్ విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. శివరావు తన ఉద్యోగ సర్వీసులో ఎలాంటి మెమోలకు అవకాశం ఇవ్వకుండా రెవెన్యూ వ్యవస్థ నుండి పురపాలక సంఘంలోకి వచ్చాక అందరితో కలసి పనిచేసి మంచితనానికి మారుపేరులా నిలిచారన్నారు. పదవీ విరమణ అనంతరం శివరావు కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సింగు రమేష్, లింగాల కుమార్, చింతల శ్రీనివాస్, కిషోర్‌కుమార్, సుధాకర్, రమేష్, శ్రీనివాస్, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# మంత్రి, ఎమ్మెల్యే,లను మర్యాదపూర్వకంగా కలిసిన సొసైటిచైర్మన్

**-మండల ప్రధాన సమస్యల**

**పరిష్కారం కోసం కృషిచేయాలని వినతి**

గార్ల, మే31 ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో తెలంగాణ రాష్ట్ర సమాచార గృహనిర్మాణ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు నియోజకవర్గ శాసనభ్యులు కోరం కనకయ్య, లను గార్లమండల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజి ఎంపిపి మాళోత్ వెంకట్‌లాల్, మాజి సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులలతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకొని గార్ల మండల ప్రధాన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధచూపి పరిష్కారానికి కృషి చేయాలని వివరించి వినతి పత్రాలను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మండల పరిధి రాంపురం గ్రామసమీపంలో ప్రవహిస్తున్న పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి సరియైన రహదారి మార్గం లేక యేండ్లతరబడి పంచాయితీల పరిధి గ్రామాల ప్రజలు పడుతున్న అవస్థలను తీర్చాలని కోరారు. వర్షాలు పడిచెరువులు నిండినా వరిపంట చివరికి సక్రమంగా నీరందకపోవడంతో పంట చేతికందక మండల రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. వర్షాలపై ఆధారపడి పంటలు పండిస్తున్న రైతుల ఆందోళన చెందకుండా గుండెనిబ్బరంగా పంటలు పండించుకునేందుకు మున్నేరువద్ద చెక్‌డ్యాం నిర్మాణం చేపట్టి కాలువల ద్వారా ప్రతిఎకరాకు సాగునీరందించే ప్రయత్నం చేయాలని కోరారు. మండలకేంద్రంలో క్రీఢామైదానం లేక క్రీఢాకారులు, యువత అనేక ఇబ్బందులు పడుతున్నారని, అందుకు క్రీఢామైదానాన్ని ఏర్పాటుకు తమవంతు కృషి చేయాలని వినతి పత్రాలను అందించి కోరారు. ఈసందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించి గార్లమండలంపై నాకు వ్యక్తిగతంగా అభిమానం ఉందని సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజి ఎంపిపిలు మాళోత్ వెంకట్‌లాల్, భట్టు నాగరాజు, కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు, ఏఎంసి మాజిచైర్మన్ భూక్య నాగేశ్వరావు, సొసైటి డైరక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, మండల నాయకులు మన్నేపల్లి సైదయ్య, జాస్తి సత్యనారాయణ, కీసర మోహన్‌రెడ్డి, బీరవెల్లిసంజీవరెడ్డి, గంగావత్ రాంసింగ్ నాయక్, పాల్శ్య కిషన్, రవి, మాజిసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, వెంకటరెడ్డి, సాగర్‌బాబు, టౌన్‌ప్రసిడెంట్ పల్లానర్సయ్య, మార్కెట్ కమిటి డైరక్టర్ భూక్య అశోక్, చాంద్‌మల్, కట్టాశ్రీను, షేక్ యాకూబ్పఆష, లెనిన్, మోహిన్, మోతిలాల్, సురేష్, భద్రాద్రి, భూక్య రామ్‌సింగ్, జాటోత్‌రవి, నాగరాజు, వెంకయ్య, సురేష్, కడియంవెంకన్న, ఎల్లంకిసాయి, లింగాల నాగేశ్వరావు, షబీర్, అఫ్జల్, విజయ్, పాష, మాన్సింగ్, తదితరులున్నారు.

# ఉపాధిహామీ పథకంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి

గార్ల, మే31 ప్రభాతవార్త:

మండల పరిధి మద్దివంచ గ్రామపంచాయితీలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని మద్దివంచ గ్రామప్రజలు ఎంపిడిఓ మంగమ్మను కోరారు. శనివారం మండల పరిధి మద్దివంచ గ్రామంలో ఉపాధి హామీలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని గ్రామస్తులు గ్రామానికి వచ్చిన ఎంపిడిఓ మంగమ్మను డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో 6లక్షల నుండి 10లక్షల రూపాయల వరకు అవకతవకలు జరిగాయని, ఉపాధి పనులు చేయని వారికి సైతం వేలరూపాయలు వరకు బ్యాంకు ఖాతాలలో జమ అయ్యాయని ఆరోపిస్తు వెంటనే సమగ్రంగా విచారణ చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# మతోన్మాదులతోనే దేశానికి ప్రమాదకరం

**దేశ సంపద కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం**

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇండ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. వరంగల్ నగరంలోని తమ్మెర భవన్ శివనగర్ లో శనివారం సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈసమావేశానికి గన్నారపు రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధాని మోడీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించిన బిజెపి యుద్ధోన్మాదానికి కూడా తెరలేపిందని, మతోన్మాదులు, యుద్ధోన్మాదులతో దేశానికి ప్రమాదకరం అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం, భూస్వామ్యం, ఫాసిజం రాజ్యమేలుతున్నాయని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో 16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని, దానికి కేవలం 119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక సాంఘిక రాజకీయ ఉద్యోగ కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్ లో విప్లవ కారులను ఎన్ కౌంటర్ ల పేరుతో హననం చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమ జీవుల పార్టీ సిపిఐ అన్నారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు. జూలై 30,31 వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయండిసీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవిజూలై 30, 31 తేదీల్లో వరంగల్ లో నిర్వహించనున్న సిపిఐ వరంగల్ జిల్లా సదస్సును మహాసభను చేయాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి విజ్ఞప్తి చేశారు. జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభల నిర్వహణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కె బాష్ మియా, పనాస ప్రసాద్, జిల్లా నాయకులు దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, గుండె భద్రి, గుంపెల్లి మునీశ్వర్, వీరగోని శంకరయ్య, సంగి ఎలెంధర్, కందిక



# టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే నిలుపుదల చేయాలి!

**సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలల మూసివేత సరికాదు!!..**

**బడిబాటను చిత్తశుద్ధితో నిర్వహించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి!!!**

**టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి**

*వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త*

టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్ )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ విద్యాశాఖ పాఠశాలల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తాం అనే నమ్మకం కలిగించడం ద్వారా బడిబాటలో విద్యార్థుల నమోదు పెంచాలని ఒకవైపు చెపుతూనే మరొకవైపు విద్యాశాఖ శుక్రవారం నాడు విడుదల చేసిన 1267/శీనిళి।।।!!1/2024 ఉత్తర్వుల ప్రకారం పాఠశాలల పున ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పూర్తి చేయాలని అశాస్త్రీయంగా నిబంధనలు రూపొందించడాన్ని టిపిటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ,ఉత్తర్వులు పాఠశాలల మూసివేతకు దారితీస్తున్నాయని,వెంటనే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని విద్యాశాఖను డిమాండ్ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రాథమిక పాఠశాలలో 10లోపు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ,60 లోపు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు ,90లోపు విద్యార్థులకు ముగ్గురు ఉపాధ్యాయులు ఉండాలని విధించినారు. ఇట్లాంటి అసంబద్ధమైన నిబంధన వల్ల తల్లిదండ్రులు ఏ నమ్మకంతో తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలలో నమోదు చేస్తారో ప్రభుత్వమే ఆలోచించాలన్నారు. ఇట్లాంటి నిబంధనల వల్ల ప్రాథమిక పాఠశాలలు మూసివేతకు లోనవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నమోదైన విద్యార్థుల సంఖ్యతో పాఠశాలల ప్రారంభంలోపే సర్దుబాటు చేయడం వల్ల పాఠశాలలకు నష్టం జరుగుతుందన్నారు. బడిబాట అనంతరం జూన్ 30వ తేదీ నాటికి నమోదైన విద్యార్థుల సంఖ్య తో సర్దుబాటు చేసేలా ఉత్తర్వులు సరిచేయాలని, ప్రాథమిక పాఠశాలలో కనీసం 10 లోపు పిల్లలకు ఒక టీచరు, 30లోపు పిల్లల వరకు ఇద్దరు టీచర్లు , 50 మంది పిల్లల వరకు నలుగురు టీచర్లు, 50 మంది పైగా ఉన్న పాఠశాలలకు ఐదుగురు ఉపాధ్యాయులు చొప్పున ఉండేలా ఉత్తర్వులు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు బాధ్యతగా బడిబాటను విజయవంతం చేసేలా టీపీటీఎఫ్ సహకరిస్తుందని, ప్రత్యక్షంగా పాల్గొంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ,రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి, జిల్లా ఉపాధ్యక్షులు ఇప్పకాయల కుమారస్వామి, చంద్రగిరి లక్ష్మయ్య,జిల్లా కార్యదర్శి జి.రమేష్, నాయకులు నిగ్గుల భిక్షపతి, పాలకుర్తి సదానందం, లకుం భాస్కర్




# ధూమపాన నిషేధ దినోత్సవం

*భీమదేవరపల్లి మే 31 ప్రభాతవార్త:*

ప్రపంచ ధూమపాన నిషేధదినోత్సవం వైద్య సిబ్బంది ,పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు. శనివారం రోజునవైద్య సిబ్బంది పోలీస్ సిబ్బంది సంయుక్తంగా ధూమపానం వలన ఊపిరితిత్తుల వ్యాధులు క్యాన్సర్ లాంటి వ్యాధులు అనేక అనారోగ్య సమస్యని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆశ వర్కర్లు ధూమపాన ప్రభావాన్ని పాట రూపంలో సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో గ్రామస్తులను ఆకట్టుకున్నారు. గ్రామంలో వీధి వీధినా ధూమపాన నిషేధంపై నినాదాలు చేస్తూ ప్లే కార్డుల ద్వారా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంగర ఎస్సై దివ్య, ముల్కనూర్ ఏఎస్ఐ సంపత్ కుమార్ పోలీస్ సిబ్బంది వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



## వరంగల్ వార్త

# డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన మేయర్ కమిషనర్

**12 మోరీలు నుండి మేదరి బస్తి వరకు డ్రైయిన్ల పరిశీలన**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

బల్దియా పరిధి లోని 28,29 డివిజన్ ల పరిధి లో గల 12 మోరీలు నుండి మేదరి బస్తి వరకు గల డ్రైయిన్ ను శనివారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి



క్షేత్ర స్తాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యం లో రెండు డివిజన్ ల పరిధి లో గల డ్రైన్ ల ప్రధాన నాలా తో పాటు రైల్వే ట్రాక్ వైపు గల డ్రైన్ మేదరి బస్తి వద్ద గల డ్రైన్ స్థితి గతులను పరిశీలించడం జరిగిందని వర్షాకాలం లో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముంపు ప్రాంతాల నివారణకు సంబంధించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని రైల్వే ట్రాక్ వెంబడి అసంపూర్తి గా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి ఇంచార్జ్ ఎస్ ఈ, సిపి లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్ ఎంహెచ్ఓ డా. రాజేష్ ఏసీపీ శ్రీనివాస్ ఈ ఈ రవికుమార్ టి పి ఎస్ శ్రీకాంత్ ఏ ఈ మోజామిల్ పాల్గొన్నారు.

# డి ఆర్ ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నక్కల గుట్ట లోని**

**డి ఆర్ ఎఫ్ కార్యాలయం నర్సరీల పరిశీలన...**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వర్షాకాలం నేపథ్యం లో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డి ఆర్ ఎఫ్) సిబ్బంది నిరంతరం అప్రమత్తం గా ఉండాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ లోని నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో గల డి ఆర్ ఎఫ్ కార్యాలయం తో పాటు నర్సరీ నీ మేయర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికం.గా తనిఖీ చేసి సమర్థవంతంగా నిర్వహించుటకు తన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కార్యాలయం లో ఉన్న బోట్లను పరిశీలించి వాటి పని తీరును స్థితి గతులను (కండిషన్) అడిగి తెలుసుకోవడం తో పాటు సిబ్బంది తో మాట్లాడి విధి నిర్వహణ తీరు ను అడిగితెలుసుకున్నారు. నర్సరీ నీ సందర్శించిన మేయర్ ఇందులో పెంచబడుతున్న మొక్కల రకాలను సిబ్బందిని అడిగి తెలుసుకొని రాబోవు వనమహోత్సవాన్ని దృష్టి లో ఉంచుకొని ఎక్కువ మొత్తం లో మొక్కలను పెంచాలని మొక్కల పెంపకానికి అందజేతకు సంబంధించిన రికార్డులను సక్రమం గా నిర్వహించాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ ఈ ,సి పి లు శ్రీనివాస్ రవీందర్ రాడేకర్ ఈ ఈ లు రవికుమార్ మాధవి లత ఏసిపి రజిత డి ఈ రాజ్ కుమార్ టి పి ఎస్ రోజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## మూడు నెలల రేషన్ ఒక నెలలోనేరేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

*జనగామ టౌన్, 31 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పంపిణీ చేసే సన్న బియ్యం రేషన్ కార్డుల లబ్ధిదారులకు మూడు నెలల గ్రాసాన్ని జూన్ మాసం లోనే అందించనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారిని సరస్వతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని జూన్, జూలై మాసంల తో పాటు ఆగస్టు మాసం సన్న బియ్యం రేషన్ అందిస్తున్నందున రేషన్ కార్డు లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. సంబంధిత లబ్ధిదారులు జూన్ నెల 1 టవ తేదీ నుండి 30వ తేదీ లోపు సంబంధిత రెషన్ షాపుల ద్వారా పొందాల్సిందిగా జిల్లా సివిల్ సప్లై అధికారిణి తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు..

### తహశీల్దార్ మందడపు రామారావు

*తరిగొప్పుల, మే 31,ప్రభాత వార్త:*

భూ భారతి చట్టం (2025) అమలులో భాగంగా, వచ్చే జూన్ నెల 3వ తేదీ నుంచి మండలంలోని అన్ని



గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని తహశీల్దార్ మందడపు రామారావు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరి ఇతర భూ సమస్యలు ఉన్నా వచ్చే నెల 3వ తేదీ నుంచి రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. జూన్ 3న నర్సాపూర్, 4న అబ్దుల్ నాగారం, 5న బొంతగట్టు నాగారం, 6న అంకుశపురం, 9న సోలిపురం, 10 న పోతారాం, 11 న అక్కరాజుపల్లి, 12 న తరిగొప్పుల లో సదస్సులు నిర్వహించబడ తాయని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రామారావు కోరారు.

## సంగమేశ్వర్ సేవలు అమూల్యమైనవి

*బచ్చన్నపేట, మే31 ప్రభాతవార్త:*

సంగమేశ్వర్ సేవలు అమూల్యమైనవి అని శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం కొడవటూర్ ఈవో చిందం వంశీ అన్నారు. స్వయంభు శ్రీ సిద్దేశ్వరస్వామి దేవస్థానం కొడవటూర్ నందు అర్చక విధులను నిర్వర్తించి శనివారం పదవి విరమణ పొందుతున్న శ్రీమతం సంగమేశ్వర్ పదవి విరమణ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఈ వో వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశ్శివాయ, అర్చకులు సదాశివుడు మహాశివుడు, పాలకమండలి డైరెక్టర్లు నిమ్మ కరుణాకర్ రెడ్డి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, శివ రాములు, వెంకటేశ్వర్లు. సిబ్బంది భాను ప్రకాష్ రెడ్డి, లక్ష్మీ శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

*రఘునాథపల్లి, మే 31 ప్రభాతవార్త:*

మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి మేము సైతం అంటూ ప్రజల కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సేవ సంస్థలు అభినందనీయమని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవల్లి శ్రీనివాస్ రెడ్డి



అన్నారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పొట్లపల్లి కమల మనోహర్ రావు ఫౌండేషన్ అశ్వరావు పల్లి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాటర్ ప్యూరిఫైర్ ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ బస్టాండ్ సమీపంలో ప్రయాణికులకు ప్రజలకు మంచినీటి సరఫరా చేయడం చాలా సంతోషకరమని అన్నారు. పల్లె పల్లెల్లో అనేక సేవా కార్యక్రమం చేపట్టి ముందుకు వస్తున్న వారి సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ యజమాని పొట్లపల్లి కళాధర్ రావు, జనగామ డిపో మేనేజర్. స్వాతి, కుర్ర సురేందర్ గౌడ్, సంస్థ ప్రతినిధి రవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు కావటి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగుకు రైతన్నలు సమాయత్తం..

### ముందస్తు వర్షాలతో రైతన్నల్లో ఆనందం

*నర్మెట, మే 31, ప్రభాతవార్త :*



అనుకోని వర్షాలు ముందస్తు రుతుపవనాలు రైతన్నల్లో ఆనందాన్ని నింపాయి. ఖరీఫ్ సాగుకు సమయుత్త మవుతున్న రైతులు విత్తనాలు కొనుగోలు చేయడం, పంట పొలాల్లో పెంటలు కొట్టడం, దుక్కులు దున్నడం, అచ్చులు తోలడం, పత్తి విత్తనాలు విత్తడంలో మునిగిపోయారు. ఖరీఫ్ వరి నారు సైతం మండేలు కట్టి దుక్కులను సిద్ధంగా ఉంచుకున్నారు. గత ఏడాది పంట దిగుబడులు ఆశించినంత రాకపోవడంతో కొంత నిరాశ చెందిన రైతన్నలు ఈ ఏడాది తొలకరి చినుకులకు సంబరంతో పొలం బాట పట్టారు. గత ఏడాది పత్తి 5610 ఎకరాలు. వరి 3620 ఎకరాలు. మొక్కజొన్న 390 ఎకరాలు. మిరప 36 ఎకరాలు, పొగాకు 62 ఎకరాలు, కంది 126 ఎకరాలు , కూరగాయలు 42 ఎకరాలలో సాగు చేశారు.



## బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి..

### రూరల్ సీ ఐ శ్రీనివాసరెడ్డి

*రఘునాథపల్లి, మే 31 ప్రభాతవార్త:*

మత సామరస్యానికి ప్రతి క గా నిలిచే బక్రీద్ పండుగను సోదర భావంతో శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి సూచించారు. శనివారం ఆయన




మాట్లాడుతూ రూరల్ సర్కిల్ పరిధిలోని రఘునాథపల్లి , లింగాల గణపురం., చిల్పూర్ పోలీస్ స్టేషన్లో పరిధిలో గల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , ఆ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రజలంతా పండుగను మత సామరస్యంతో జరుపుకునే విధంగా ఉండాలన్నారు. ప్రతి పండుగను ఈ ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఏదైనా సమస్య ఉంటే సమస్య పరిష్కారానికి పోలీసులను కలవాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తే ప్రమాదం ఉంటుందని కాబట్టి మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు రెచ్చగొట్టే ఆసత్య కర పోస్టులు పెట్టడం ద్వారా శాంతిభద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేసే వారిపై సోషల్ మీడియాలో పెడితే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## వార్తాపత్రికకు కృతజ్ఞతలు తెలిన రైతు

### వార్త ప్రభావం

*బచ్చన్నపేట, మే31 ప్రభాతవార్త:*

మొలకెత్తలేదా....ఐతే సైంటిస్టును పంపిస్తాలే అనే కథనం ప్రచురించగా






వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి సంబందిత రైతు గొడుగు సతీష్ కు జెకెఎస్ ఎరువుల దుకాణం యాజమాన్యం జికె పద్మ వరి విత్తనాల సమానమైన విలువగల సిరి సిడ్స్ కంపెని సిరి 2288 స్టార్ వరి విత్తనాలను అందించారు. రైతు గోడుగు సతీష్ మాట్లాడుతూ రైతులకు అండగా నిలబడి సమస్యను పరిష్కరించిన వార్తాపత్రికకు మరియు వ్యవసాయ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్

*బచ్చన్నపేట, మే31 ప్రభాతవార్త:*

బచ్చున్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కురాము శంకరమ్మ రాములు కూతురు కల్పన సాగర్ వివాహానికి కోడూరు శివకుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. రేక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ గౌడు కు గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో పసుల శ్రీనివాస్, పిట్టల ఇస్తారి ,కురాము కనకయ్య, కురాము భాస్కర్ ,పాతకోటి సత్యయ్య, ఖురాము రాములు, పసుల పరశురాములు, కురామ్ నారాయణ పాల్గొన్నారు.



# ప్రాణాంతకమైన పొగాకు దూరంగా ఉండాలి

నర్సంపేట, మే 31, (ప్రభాతవార్త)

క్యాన్సర్‌తో పాటు పలు అనారోగ్య సమస్యలకు దారితీసే పొగాకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని బానోజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.అరుణ్‌కుమార్ అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మంత్రి నర్సంపేట నగరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పొగాకు వాడకాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన పెంచడం అలాగే పిల్లలను పొగాకు పరిశ్రమల ప్రభావం నుండి రక్షించడం మన సమాజానికి అత్యంత అవసరం, పొగాకు వాడకం వల్ల ప్రతి ఏడాది కోట్లాది మంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని, ఇది పూర్తిగా నివారించి మరణాలు లేకుండ చేయాలని తెలియజేశారు. డిప్యూటి డెమో అనిల్‌కుమార్ మాట్లాడుతూ



పొగాకు వాడకాన్ని నియంత్రించడంలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలు, ఆరోగ్య నిపుణులు, ఉపాధ్యాయులు ప్రతి పౌరుడు కలిసికట్టుగా పనిచేయాలని ఇది కేవలం ఆరోగ్య సమస్య మాత్రమే కాదు. ఒక సామాజిక బాధ్యత కూడా, పొగాకు వాడకం వాడేవాళ్ళకే కాకుండా వారి కుటుంబాలకు కూడా హానికరం అని అన్నారు. దీనిని వాడడం వలన నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, ఊపరితిత్తుల క్యాన్సర్, హార్ట్ ఎటాక్, పక్షపాతము, జ్ఞాపకశక్తి లోపించడము, గర్భిణీస్త్రీలలో గర్భస్రావాలు, జరగడం, కడుపులోని బిడ్డ ఎదుగుదల లేకుండా పట్టడం అంగవైకల్యంతో పుట్టడము, వైవాహిక జీవితానికి ఆటంకం ఏర్పడడం మొదలగు అనార్థాలకు ప్రధాన కారణమని ఈ పొగాకును వినియోగించడమే అన్నారు. కాబట్టి దీనికి దూరంగా ఉండి ప్రజాలంతా ఆరోగ్య సమాజానికి పునాదులు వేయాలని కోరారు. పొగాకు లేని సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.అరుణ్కుమార్, పల్లెదావఖాన డా.భవాని, డిప్యూటి డెమో అనిల్‌కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు రాణి, సరోజన, పందరి బాయ్, ఆరోగ్య కార్యకర్తలు శ్రీవాణి, అరుణ, వసుందర, రాజమణి, అరుణ, రజిత, జామిన్, మల్లారెడ్డి, ఆశా కార్యకర్తలు, సరోజన, కోమల, రమ, తదితరులు పాల్గొన్నారు.




## అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాలకు చర్యలు

**-విద్యుత్‌శాఖ డిఈ పి.తిరుపతి**

నెక్కొండ, మే 31, (ప్రభాతవార్త)



అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాలకు చర్యలు చేపట్టాలని విద్యుత్‌శాఖ డిఈ పి.తిరుపతి తెలిపారు.నర్సంపేట డివిజన్ పరిధిలో గల మిషన్‌భగీరథ(వాటర్‌గ్రిడ్) మరియు ఆసుపత్రులకు నిరంతరముగా విద్యుత్ సరఫరా చేయుటకు అదనపు లైన్‌లు మరియు లైన్‌ల మరమ్మత్తులు చేపట్టినామని,ప్రత్యామ్నయ ఫీడర్ల ద్వారా వెంటనే సరఫరా పునరుద్ధరించే విధముగా పనులు పూర్తి చేస్తామని నర్సంపేట డివిజనల్ ఇంజనీర్ పి.తిరుపతి తెలిపారు.

## వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయలి

**-అఖిల భారత ఐక్య రైతు సంఘం**

**రాష్ట్ర సహాయకార్యదర్శి చంద్రన్న**

నర్సంపేట, మే 31, (ప్రభాతవార్త)




భారత వ్యవసాయ రంగంలో ఎం.ఎస్.స్వామినాథన్ సూచించిన సిఫారసులను అమలు చేసి రైతాంగ, వ్యవసాయ రంగ పురోభివృద్ధికి కృషి చేయటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఎఐయుకెఎస్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం, నర్సంపేట డివిజన్ ప్రథమ మహాసభ కత్తుల కొమురయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చంద్రన్న మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలు రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని ఆదాని, అంబానీ లాంటి బడా కార్పోరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతూ, దేశ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. దేశంలోని రైతులు 100 రకాల పంటలు పండిస్తుంటే కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి కేవలం 14 రకాల పంటలకే అరకొర మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకోవడం వ్యవసాయ రంగం పట్ల మోడి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. దేశంలో అత్యధిక మంది రైతులు పండించే వరి ధాన్యానికి గత రేటు కంటే కేవలం 69 రూపాయలే పెంచి మద్దతు ధరలు పెంచామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి ప్రారంభించగా టియుసిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి అద్దూరి రాజు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్‌లు పాల్గొన్నారు.

## అంబర్ గుట్కా తినడం మానుకోవాలి

దుగ్గొండి, మే 31, (ప్రభాతవార్త)

అంబర్ గుట్కా తినడం మానుకోవాలని డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండల ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్ తినడం వలన క్యాన్సర్ వస్తుందన్నారు. దూమపానం ప్రమాదకరమన్నారు. నోటి, గొంతు క్యాన్సర్ వ్యాధి వస్తుందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పీవో రవీంద్ర, అర్చన, ఆచార్య, డా.విజయ్‌కుమార్, డా.కిరణ్‌రాజ్, డా.రాకేష్, సోమేష్, పృథ్వీరాజ్, భరత్‌కుమార్, అనిల్, వసంతి, హుస్సేన్, వనమాల, సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, హెచ్‌వి సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు అనారోగ్యంతో మృతి

**-పలువురి సంతాపం**

దుగ్గొండి, మే 31, (ప్రభాతవార్త)



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బైగాని వీరస్వామి శుక్రవారం అనారోగ్య ంతో మృతిచెందారు. మృతుడి పార్థీవ దేహానికి మాజీ జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్నను దర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, శంకేషి కమలాకర్, కూస రమేష్, కామిశెట్టి ప్రశాంత్, పిండి కుమారస్వామి, కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్‌ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, సుకినె రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల బాబు, ఒలిగె నర్సింగరావు, చుక్క రమేష్, మాజీ ఎంపిపి బూరుగు రవీందర్, కొలిపాక బిక్షపతి, కొలగాని రవి, జంగిలి నగేష్, ఎర్రల కమలాకర్, శంకేషి రమేష్, కాగా న్యూడెమోక్రసి నాయకులు సోమ భాస్కర్, ఎలకంటి రాజేందర్, జక్కుల తిరుపతి, కుమార్, అజయ్, మోపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, దండు చిరంజీవి, రామకృష్ణ, తాళ్ల రవీందర్, బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి, పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. తడుక అశోక్‌గౌడ్, నేదురు రాజేందర్, నూతన కమిటి శ్రీనివాస్, ప్రభాకర్, నవీన్, బానోతు రమేష్, కాగా సిపిఎం నాయకులు ఈసంపెల్లి బాబు, అక్కపెల్లి సుధాకర్, నల్గొండ మొగిళి, నర్సింహరెడ్డి, ఎంసిపిఐయు రాష్ట్ర కమిటి సభ్యులు కుసుంబ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహ్మద్‌రాజాసాహెబ్, నాగెల్లి కొమురయ్య, సింగతి మల్లికార్జున్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

దుగ్గొండి, మే 31, (ప్రభాతవార్త)



షాపు యజమానులు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏడిఏ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మన గ్రోమోర్ సెంటర్, పరమేశ్వర, శివ, వెంకటేశ్వర విత్తన దుకాణాలపై డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్సు టీమ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా స్టాకు రిజిస్టర్లను రశీదు పుస్తకాలను పరిశీలించారు. విత్తనాలు కొనుగోలు చేసిన వారికి తప్పకుండా రశీదు ఇవ్వాలన్నారు. కాలం చెల్లిన మందులు అమ్మవద్దన్నారు. షాపుల వద్ద ధరల పట్టికలు రాయాలన్నారు. ఏవో మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదల ఇంటి కల సహకారం అవుతుంది

**-పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి**

నెక్కొండ, మే 31, (ప్రభాతవార్త)



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని పేద ప్రజలకు సొంతింటి కల సహకారం అవుతుందని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మరియు నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు.శనివారం దీక్షకుంట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలు ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.పేద ప్రజల సంక్షేమము ధ్యేయంగా పనిచేసిన ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.గత టిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఆవుల శ్రీనివాస్, లావుడియా తిరుమల్, ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, బోడ శ్రీకాంత్, దీక్షకుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెర్గు కుమారస్వామి, నాయకులు పులి నవీన్, చీర కిరణ్, రావులపల్లి రాజ్‌కుమార్, ధోనికెన సూరయ్య, గంధం రాంబాబు, బుడిగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఐని కలిసిన వేమన రెడ్డి సంఘం సభ్యులు

నర్సంపేట, మే 31, (ప్రభాతవార్త)



నర్సంపేట వేమన రెడ్డి సంఘం డివిజన్ నర్సంపేట సీఐ ఎల్.రఘుపతిరెడ్డిని నర్సంపేట వేమన రెడ్డి సంఘం సభ్యులు సన్మానించారు. అధ్యక్షులు చింతల కమలాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, వీరమల్ల మాధవరెడ్డి, బైరి తిరుపతిరెడ్డి, కే.విజేందర్‌రెడ్డి, కోమల్ల గోపాల్‌రెడ్డి, గోలి శ్రీనివాస్‌రెడ్డి, వీరమల్ల సంజీవరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, బిల్లా ఇంద్రారెడ్డి, మాదుగుల మల్లారెడ్డి, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, పెరుమాళ్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించరాదు

భూపాలపల్లి, మే 31, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లాలోని విద్యుత్ స్తంభాల పైన వైర్లు లాగినటువంటి కేబుల్ టీవీ ఆపరేటర్స్, ఇంటర్నెట్ వ్యాపారస్తులతో శనివారం భూపాలపల్లి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. మల్చూర్ నాయక్ సమావేశం నిర్వహించారు. కేబుల్ టీవీ వైర్లు వివిధ కంపెనీల ఇంటర్నెట్ వైర్లు విద్యుత్ స్తంభాలపై అస్తవ్యస్తంగా తగిలించడం వలన విద్యుత్ సిబ్బందికి మరమత్తులు చేయడం ఇబ్బంది కలుగజేయుచున్నా యి. ఒక్కోసారి పోల్స్ పైన ఎక్కుటకు కూడా వీలుపడడం లేదు. కొన్ని రోడ్లపై వైర్లు క్రిందికి వేలాడుతూ ఉండటం వలన అక్కడ సాధారణ పౌరులు తిరుగు తున్నప్పుడు తట్టుకొని ప్రమాదానికి గురి చేస్తున్నాయి. కేబుల్ టీవీ వైర్లు కరెంటు వైర్లకు తగిలినప్పుడు వీటి ద్వారా విద్యుత్ ప్రసరించి ఇళ్లలో వినియో గదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. వాస్తవానికి, విద్యుత్ స్తంభాలు కేవలం విద్యుత్ సరఫరా కు మాత్రమే నిర్దేశించినవి, కేబుల్ టీవీ లేదా ఇంటర్నెట్ ఆపరేటర్స్ ప్రత్యేకంగా స్తంభాలు స్థాపించుకొని వైర్లు లాగించాలి. వివిధ కారణాలతో అనేక కేబుల్ టీవీ, ఇంటర్నెట్ వ్యాపారులు విద్యుత్తు స్తంభాలను ఎంచుకొని వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో విద్యుత్ శాఖ సంబంధించిన పోలుకు అర్బన్ ఐతే 20 రూపాయలు మరియు రూరల్ ఐతే 15 రూపాయలు చొప్పున పెనాల్టీ విధించుచున్నది. మరియు ఇట్టి ఆపరేటర్లు కి సంబంధించిన వైర్లను ఒక క్రమ పద్ధతిలో కట్టి వేలాడకుండా విద్యుత్ వైర్ల నుంచి సరైన దూరం పాటించి ప్రమాద రహితముగా ఉంచుకోవాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది. క్షేత్రస్థాయిలో కరెంటు లైన్ మెన్ సంబంధిత కేబుల్ వినియోగదారులు జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాలని నిర్ణయించ నైనది. ఇట్టి విషయంలో కేబుల్ టీవీ మరియు ఇంటర్నెట్ వ్యాపారులు సమస్యను గుర్తించి విద్యుత్ శాఖతో సహకరించాల్సిందిగా కోరనైనది. ఈ సమావేశంలో భూపాలపల్లి విద్యుత్ శాఖ డిఈ పాపి రెడ్డి, ఏడిఈ నాగరాజు అదేవిధంగా భూపాలపల్లి జిల్లా లోని కేబుల్ మరియు ఇంటర్నెట్ కు సంబంధించిన ఆపరేటర్లు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**బాల్ బ్యాట్మెంటన్ క్రీడల ప్రారంభం**

చిట్యాల, మే 31 ప్రభాతవార్త:



క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, జాతీయ స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయ ఆవరణలో వరంగల్ ఉమ్మడి జిల్లా ల స్థాయి ఆహ్వానిత బాల్ బ్యాట్మెంటన్ క్రీడోత్సవాలను శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం అలబడుతుందని అన్నారు. పాఠశాల స్థాయి నుండి క్రీడాకారులు క్రీడల్లో పాల్గొంటూ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుండి తనకు బాల్ బ్యాట్మెంటన్ క్రీడా అంటే ఇష్టమని పేర్కొన్నారు. బాల్ బ్యాట్మెంటన్ క్రీడకు క్రీడల స్థాయిలో 2 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా అధ్యక్షుడితోపాటు, క్రీడాకారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చా రు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, బాల్ బ్యాట్మెంటన్ క్రీడను ఆడి క్రీడాకారులను ఆకట్టుకున్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకుడు కటంగూరి రామ్ నర్సింహారెడ్డి, మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ,క్రీడా కమిటీ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ సాంబయ్య, ఉపాధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, బుచ్చిరెడ్డి, స్వామి, అజ్మీద్ పాషా, కోశాధికారి రవీందర్, నాయకులు పులి తిరుపతిరెడ్డి, చిలుకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య,బుర్ర లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, సర్వ శరత్, అరకొండ కుమార్, ఆరేపల్లి మల్లయ్య, గుండా రవీందర్, చిలుముల రాజమౌళి, క్యాతం మార్కండేయ, నరసయ్య, నరసింహ రాములు, 24 జట్ల క్రీడాకారులు



## జాకీర్ హుస్సేన్ సేవలు మరువలేనివి

భూపాలపల్లి, మే 31, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే5 గని ఆవరణలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యం లో కేటీకే5 ఇంక్లైన్ మేనేజర్ గా పనిచేసి పదోన్నతిపై ఇల్లెందు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా బదిలీపై వెళ్తున్న జాకీర్ హుస్సేన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం కు భూపాలపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ పశునుటి రాజేందర్ , సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం తదితరులు పదోన్నతి పొందిన అధికారి జాకీర్ హుస్సేన్ కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కేటీకే5గనిలో పని చేసినంత కాలం కార్మికులకు పనిలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తిలో తనదైన ముద్ర వేస్తూ ఇటు కార్మికుల, అధికారుల మన్ననలు పొందారు. ఇల్లెందు ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా రక్షణలో కార్మికుల శ్రేయస్సు కోసం తమదైన ముద్ర వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు రవికిరణ్ , సింగరేణి బిసి వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ సెక్రటరీ నవీన్ కుమార్ , కేటీకే5 ఇంక్లైన్ జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ తాళ్ల రాంచందర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ బండి వెంకటేష్ , సేఫ్టీ కమిటీ నాయకులు , మైన్స్ కమిటీ నాయకులు టెంపుల్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్పీగా నరేష్ కుమార్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ గా ఏ. నరేష్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పోలిసు శాఖలో 1991 సంవత్సరంలో ఎస్సైగా ఎంపికయిన అదనపు ఎస్పీ నరేష్ కుమార్, మొదట ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుల్తానాబాద్, రాయికల్ , కోరుట్ల, వేములవాడ, కరీంనగర్ రూరల్ లో ఎస్సైగా విధులు నిర్వహించి, 2006 లో సీఐగా పదోన్నతి పొంది, సీఐడి వరంగల్, టేకులపల్లి, ఖమ్మం, కొత్తగూడెం, జగిత్యాల, ఖానాపూర్ సీఐగా విధులు నిర్వర్తిస్తూ, 2017 లో డిఎస్పీగా పదోన్నతి పొంది, మహబూబాబాద్, మామునూర్ ఏసిపి గా విధులు నిర్వర్తిస్తూ, 2023లో అదనపు ఎస్పిగా ప్రమోషన్ పొంది, ఖమ్మం పోలీసు కమిషనరేట్ లో అదనపు డీసీపీ అడ్మిన్ గా విధులు నిర్వర్తిస్తూ, భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ గా బదిలీపై రావడం జరిగిందన్నారు. అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నరేష్ కుమార్ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ, ప్రజల రక్షణ కోసం సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

# జయశంకర్ వార్త

## బీరప్ప గుడికి స్థలం కేటాయించాలని వినతి

భూపాలపల్లి, మే 31, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలో బీరప్ప గుడి నిర్మాణం కోసం స్థలం ను కేటాయించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శనివారం పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కురుమ సంఘం విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి స్థలం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు కోరె కుమారస్వామి, ఉపాధ్యక్షులు కోరె రాంబాబు, కంకల మధు, కోశాధికారి కంచు రాజేందర్, సలహాదారులు బండి మల్లయ్య, బీరప్ప గుడి పూజారి కోరె సుధాకర్, కార్య నిర్వహణ కార్యదర్శి అమృత అశోక్, సభ్యులు పోతారాజు రాజయ్య, దొడ్డి వెంకటేశ్వర్లు, సాయిల్ల శేఖర్, అమరాజీ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు

## పదవి విరమణ ఉద్యోగికి సన్మానం

భూపాలపల్లి, మే 31, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 5వ గనిలో శనివారం పదవి విరమణ పొందుతున్న ఆఫీస్ సూపరిండెంట్ అయ్యగారి శశిధర్ ఆఫీస్ సూపర్డెంట్ ను భూపాలపల్లి సెక్రటేరియల్ (క్లరికల్) స్టాఫ్, భూపాలపల్లి కమిటీ ఆధ్వర్యంలో మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 36 ఏళ్ల పాటు సింగరేణిలో వివిధ హోదాల్లో పనిచేసే కార్మికుల మెప్పు పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిప్పకుర్తి రమేష్, జనరల్ సెక్రటరీ భోగ రమేష్ నాయకులు కరీం, రామచందర్, అల్లం చంద్రయ్య, ఆకుల శ్రీనివాస్, రఘునాయక్, మల్లెపల్లి రవి, కృష్ణారెడ్డి, దాసరి సదానందం, ఆర్ వి కృష్ణారెడ్డి, చంద్రమోళి, గాలి రాజు, గుడ్ల శ్రీనివాస్, బత్తుల రవి, పులిపాక వనిత తదితరులు పాల్గొన్నారు..

## పదోన్నతి అధికారికి ఘన సన్మానం

భూపాలపల్లి, మే 31, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కే టి కే 5 ఇంక్లైన్ గని ఆవరణంలో ఏఐటియుసి గుర్తింపు సంఘం ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన గని డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎండి జాకీర్ హుస్సేన్ కు ప్రమోషన్ వచ్చి ఇల్లందు ఏరియా రక్షణ అధికారిగా బదిలీపై వెళ్తున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి గుర్తింపు సంఘం భూపాలపల్లి బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ మోటపలుకుల రమేష్ ముఖ్యఅతిథిగా వచ్చి వారికి ఘనంగా శాలువాతోసన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా, వెలగం మల్లికార్జునరావు, భోగ రమేష్, దామోదర చారి, ఎన్ నాగేంద్రబాబు, యు కుమారస్వామి, నల్ల సత్తి, టి శ్రీనివాస్, ఎం రాజేందర్, వై ప్రకాష్, శ్రీకాంత్ రెడ్డి, అఖిల్ ,ఎస్ రవీందర్ డి రఘు, బుద్ధారపు రాయమల్లు, కొండపల్లి శ్రీనివాస్, టి రమేష్, కూరపాటి శ్రీనివాస్, ఎండి అసన్, బి వీరన్న, జి భీమేష్, జి సాంబయ్య, రజనీకాంత్, జి సాగర్, సాయి తేజ, అఖిల్, పి సమ్మిరెడ్డి, రాహుల్, కే తిరుపతి, కేకే, ఎండి సర్వర్ మియా, పి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

# పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ పార్టీ అండ

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**



*మహబూబాబాద్ టౌన్,మే31,(ప్రభాతవార్త):* పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా మహబూబాబాద్ నియోజకవర్గస్థాయిలో ఒక్కరోజే రెండుకోట్ల మేరకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, బడుగు బలహీన వర్గాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ధాన్యం కొనుగోలు మొదలు ప్రభుత్వ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, మౌలికవసతుల కల్పనతో పాటు పేద విద్యార్థుల కోసం రెండువందల కోట్లతో ఇంటిగ్రేటెడ పాఠశాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువశక్తి తదితర పథకాలతో రాష్ట్రం వెలిగిపోతుందని వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు చంద్ర రాజేశ్వర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఖలీల్, కాంగ్రెస్ జిల్లా నాయకులు శంతన్ రామరాజు, రవి, నీరుటి సురేష్, సల్వాది దిలీప్, ఎడ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

### వార్త కథనానికి స్పందన

*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):*



ఈ నెల 29న వార్త దినపత్రికలో వచ్చిన 'దర్జాగా కబ్జా' అనే కథనానికి మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డులోని అయ్యప్ప అన్నదాన సత్రానికి, ప్రక్కనే ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి మధ్యలో ఉన్న 33ఫీట్ల సిసి రోడ్డును మాజీ నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధి కబ్జాకు పాల్పడుతున్నాడనే స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు వార్త పత్రికలో ప్రచురించగా స్పందించిన మున్సిపల్ అధికారులు జెసిబి సహాయంతో సిసి రోడ్డుకు అడ్డంగా పెట్టిన ఇనుప గేట్లను తొలగించారు. దీంతో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో కృషిచేసిన వార్త పత్రిక విలేఖరిని స్థానిక ప్రజలు అభినందించి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్‌కు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవని సంబంధిత మున్సిపల్ అధికారులు అన్నారు.

### మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం

*మరిపెడ,మే31,(ప్రభాతవార్త):*



అనారోగ్యంతో మృతిచెందిన ఆశా వర్కర్ చింత లింగమ్మ కుటుంబానికి అండగా ఉంటామని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ జి.రవి అన్నారు. శనివారం మండలంలోని బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన ఆశా వర్కర్ చింత లింగమ్మ(54) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న డాక్టర్ రవి ఆమె మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని ప్రభుత్వం నుండి వచ్చే సౌకర్యాలను సకాలంలో అందే విధంగా చూస్తామని అన్నారు. ఆయన వెంట పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ కావేటి మంగమ్మ, సూపర్‌వైజర్ లక్ష్మికుమారి, లలిత, హరిశ, వినోద్, ఆశ కార్యకర్తలు శైలజ, వెంకటరమణ తదితరులు ఉన్నారు.

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

*మరిపెడ,మే31,(ప్రభాతవార్త):*



వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మరిపెడ తహశీల్దారు బోడ వీరాసింగ్, ఎస్సై సంతోష్‌లు హెచ్చరించారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీనివాస, లక్ష్మి తదితర ఫర్టిలైజర్ దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారులు తప్పనిసరిగా బిల్‌బుక్‌లు, స్టాక్ రిజిస్టర్లతో పాటు నిల్వ, అమ్మకాల రిజిస్టర్‌లు తప్పనిసరిగా మెయింటెన్ చేయాలన్నారు. ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, రైతులకు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రశీదులు పొందాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారి లైసెన్స్ రద్దుచేయడంతో పాటు పీడియాక్టులు నమోదు చేస్తామన్నారు. ధరల పట్టికను రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. కాలం చెల్లిన క్రిమిసంహారక మందులు, విత్తనాలు విక్రయిస్తే సహించేది లేదన్నారు. వారి వెంట వ్యాపారులు, పోలీస్, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

### జీవాల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలి

*మరిపెడ,మే31,(ప్రభాతవార్త):*



జూన్ నెలలో అధిక వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున పశువులకు, జీవాలకు వ్యాధులు సోకకుండా జీవాల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ సి.హెచ్ మనోహర్ కృష్ణకుమార్ కోరారు. శనివారం మండలంలోని ఆకేరు, పాలేరు పరివాహక గ్రామాల్లో పశువులకు సీజనల్ వ్యాది నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో తొలకరి వానలకు భూమిపై మొలిచే పచ్చిగడ్డిని పశువులు మేయడం వలన జీవాలకు చిటిక రోగం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఫుట్ ర్యాట్ (కాలి గిట్టల పుండ్ల వ్యాధి) అంటువ్యాధని అన్నారు. ఫ్యూసో బాక్టీరియం, మైక్రోఫోరం ట్రైకో బ్యాక్టీరియా, నో డ్యూకాస్ అనే సూక్ష్మజీవుల వలన జీవాలకు సంభవిస్తుందన్నారు. గొర్రెలకు కాళ్లు, గిట్టలు చెడి విపరీతమైన నొప్పితో బాధపడుతుంటాయన్నారు. వ్యాధి సూక్తుల జీవాలను ఇతర జీవాల నుండి వేరుచేసి మొదట్లోనే కాలిగిట్టలకు కాపర్‌సల్ఫేట్, జింక్ సల్ఫేట్‌ను మూత బంధును పూతగా వాడాలన్నారు. షెడ్‌కు ముందు ఫుట్‌బాతన ఏర్పాటు చేసుకొని షెడ్ లోపల సున్నపురాయి పొడిని ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. చికిత్స కంటే నివారణ మేలని అన్నారు. వారి వెంట వెటర్నరీ వైద్య సిబ్బంది, జీవాల పెంపకం దారులు ఉన్నారు.

### మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే31,(ప్రభాతవార్త):*



కార్మికులు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ధర్నాకు దిగగా స్పందించిన కమిషనర్

మున్సిపల్ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న, యూనియన్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. శనివారం బుధవారం వరకు సమయం ఇవ్వాలని అప్పటి వరకు కార్మికులకు వేతనాలు ఇవ్వకపోతే సమ్మెకు వెళ్లాలని తెలిపారు. దీంతో కార్మికులు వేతనాలు చెల్లించకపోతే గురువారం నుండి సమ్మెకు దిగుతామని చెప్పి విధుల్లోకి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆవుల వీరన్న, చిరంజీవి, పార్నంది కృష్ణ, ఎల్లయ్య, మంజుల, అర్జున, అచ్చమ్మ, సుజాత, కళ్యాణి, శ్రీధర్, వెంకన్న, హరిబాబు, వేణు, జయసుధ, కిరణ్, సునిత తదితరులు ఉన్నారు.

# అందరికి అనుకూలంగా అభివృద్ధి పనులు చేపట్టాలి

**-ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు**



*మహబూబాబాద్ బ్యూరో,(ప్రభాతవార్త):* మహబూబాబాద్ మున్సిపాలిటీలో అందరికి అనుకూలంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలో నూతనంగా కూడళ్లలో నిర్మించనున్న ఐలాండ్ పౌంటెన్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే అభిప్రాయాలను తీసుకొని ఎవరికి ఇబ్బంది లేకుండా పౌంటెన్‌లను నిర్మించాలన్నారు. రవాణాకు అనుకూలంగా ఉండే విధంగా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నిర్మించాలని వీటిపై శాస్త్రీయంగా పూర్తి అధ్యాయనం చేసి పనులు చేపట్టాలని సంబందిత అధికారులకు సూచించారు. జిల్లాలో పాత రోడ్లే ఉన్నాయని నూతన రోడ్ల నిర్మాణం జరుగలేదని విపరీతమైన జనాభా రాకపోకల సందర్భంగా పౌంటెన్‌లను సరైన రీతిలో నిర్మించాలన్నారు. పట్టణాన్ని సుందీకరించడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సెంటర్లలో ప్రజలకు ఇబ్బందులు కలుగని స్థలంలో పౌంటెన్‌లను నిర్మించేలా చూడాలన్నారు. గతం వర్షాకాలంలో కొట్టుకపోయిన రోడ్లకు మరమత్తులు చేపట్టలేదని, జిల్లాలో 147చెరువుల వరకు కట్టలు తెగిపోయాయని వాటికి ఇంతవరకు మరామత్తులు చేపట్టలేదని దీంతో ఈ సంవత్సరం రైతులు పంటలు సాగు చేసేకునే అవకాశం లేకుండా పోయిందని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని కాలనీల్లో సరైన నీటి సౌకర్యం లేదని, విద్యుత్ సౌకర్యం కూడా లేదని కాలనీల్లో సరైన వసతులు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇతర పనులను పక్కన పెట్టి అత్యవసరమైన పనులను ముందుకు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ డిఈ ఉపేందర్, నాయకులు జెర్రిపోతుల వెంకన్న, మార్నేని రఘు, పాషా తదితరులు ఉన్నారు.

### యోగపై అవగాహన కార్యక్రమం

*బయ్యారం,మే31,(ప్రభాతవార్త):*



మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆసుపత్రి సిబ్బందికి జూన్ 21 ప్రపంచ యోగా డే సందర్భంగా యునాని వైద్యుడు శంకర్ ఆధ్వర్యంలో శనివారం యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ ట్రైనర్ పావని మాట్లాడుతూ ప్రపంచంలో యోగా వల్ల అనేక ఉపయోగాలున్నాయని దీనివల్ల శరీరం ఆరోగ్యంగా, మానసికంగా ప్రశాంతంగా ఉండొచ్చున్నారు. ప్రతి ఒక్కరు రోజు వీలైనంత వరకు యోగా చేయాలని సూచించారు. ఆరోగ్యకేంద్రం సిబ్బంది, యునాని సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు చేయూత అవసరం

*తొర్రూర్ మే 31 ప్రభాతవార్త*



సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అవసరమని శివ యాద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు నడిగడ్డ శైలజ అన్నారు. నడిగడ్డ శివాని 3వ వర్ధంతి కార్యక్రమం శనివారం డివిజన్ కేంద్రంలోని అనాథ ముస్లిం మదర్సాలో నిర్వహించారు. ట్రస్టు గౌరవ అధ్యక్షులు జలకం శ్రీనివాస్, ట్రస్టు ప్రధాన కార్యదర్శి నడిగడ్డ శ్రీశాంత్ లతో కలిసి ముస్లిం అనాథ విద్యార్థులకు బ్రెడ్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ....సమాజాన్ని సన్మార్గంలో నడపడంలో స్వచ్ఛంద సంస్థల కృషి ఎనలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సలహాదారుడు దుబ్బాక వెంకటరెడ్డి, ట్రస్ట్ ప్రతినిధులు యస్మిత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

*దుగ్గొండి, మే 31, ప్రభాతవార్త*



రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలని శాస్త్రవేత్త వీరన్న అన్నారు. మండలంలోని మల్లంపల్లి రైతు వేదికలో శనివారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి చేసి విత్తితే మేలైన పంటలు వస్తాయన్నారు. పంట సాగులో యూరియా తక్కువ వేయాలన్నారు. నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. భూసారం పెంపుకోసం ఆవుపేడ మూత్రం వేసుకోవాలన్నారు. సాగునీటిని వృదా చేయకుండా పొదుపుగా వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రావణ్‌కుమార్, ఏవో మాధవి, ఏఈవో రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు మూడు నెలల ముందస్తు రేషన్ బియ్యం

*నల్లబెల్లి, మే 31, ప్రభాతవార్త*

ప్రతి రేషన్‌కార్డు లబ్ధిదారులకు మూడు నెలల ముందస్తు బియ్యం సక్రమంగా అందేలా రేషన్ డీలర్లు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ముప్పు కృష్ణ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం మూడు నెలల సన్న బియ్యాన్ని రేషన్ కార్డు దారులకు ఒకే దఫాగా ఇవ్వనుందని ప్రతి కార్డు దారునికి ఆరు కిలోల చొప్పున మూడు నెలలకు 18 కిలోల చొప్పున తప్పక పంపిణి చేయవలసిందిగా రేషన్ డీలర్లకు తెలియజేశారు. తక్కువగా పంపిణి చేసిన డీలర్‌పై చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. కావున ప్రతి రేషన్ కార్డు దారుడు తప్పక మూడు నెలల సన్న బియ్యాన్ని, ఈ నెలలోపు రేషన్ షాపు డీలర్ దగ్గర తీసుకోవాలసిందిగా తెలియజేశారు.




## మణుగూరు ఏరియాలో 119 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

- ఏరియాలో 488 ఎంఎం వర్షపాతం
- 74హెక్టార్లలో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు
- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి
- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్

*మణుగూరు, ప్రభాతవార్త, మే 31 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాకు మే మాసానికి నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 9 లక్షల88వేల టన్నులకు గాను 11లక్షల 74వేల 795 టన్నులు సాధించి 119 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదుచేసినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. గడిచిన మాసంలో మణుగూరు ఏరియా 119 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు కృషి చేసిన ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా మేలో ఏరియా 11లక్షల 71వేల 212 టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఓవర్ బర్డెన్ డిపార్ట్‌మెంటల్‌గా 15 లక్షల కూయబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 12లక్షల 21వేల క్యూబిక్‌మీటర్లు వెలికితీసి 81శాతం నమోదు చేశామన్నారు. మణుగూరు ఏరియాకు నిర్ధేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు సమిష్టిగా కృషిచేస్తున్నామని తెలిపారు. మణుగూరు ఓసీ విస్తరణ కోసం భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. ఏరియాలో మణుగూరు ఓసీ విస్తరణ వలన రాజుపేట, విఠల్‌రావునగర్, పీకే-1ఇంక్లైన్ ఏరియా, బాపనకుంట ప్రాంతాలకు ఎలాంటి ఎఫెక్టు ఉండదన్నారు. ముఖ్యంగా రాజుపేట గ్రామానికి 20 సంవత్సరాలవరకు ఇబ్బంది లేదన్నారు. ఏరియాలో వనమహోత్సవంలో భాగంగా 74హెక్టార్లలో లక్షా 81వేల మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది మే నెలలోనే 488శాతం వర్షపాతం నమోదైందన్నారు. ఈ నెల 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు భద్రాద్రి స్టేడియంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు, ఏరియాలోని సింగరేణీయులు, వారి కుటుంబాల సభ్యులతో పాటు పరిసరగ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఏరియాలోని కాలనీల్లో 48సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, ఈ కెమెరాల మానిటరింగ్‌ను మణుగూరు పోలీస్‌శాఖవారు పర్యవేక్షిస్తున్నారన్నారు. దొంగతనాలను అరికట్టేందుకు పోలీస్‌సిబ్బందితో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది కలిసి గస్తీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా మైన్స్‌లో కూడా 118కెమెరాలు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(ఐఈడీ) వెంకట్రావు, ఏరియా ఎస్టేట్ ఆఫీసర్ బాబుల్‌రాజ్, ఏరియా ఆస్పత్రి సూరింటెండెంట్ డాక్టర్ శేషగిరిరావు, సీనియర్ పీవో సింగు శ్రీనివాసరావు, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## సమస్యలను గాలికి వదిలేసిన యాజమాన్యం

*మణుగూరు, ప్రభాతవార్త, మే31 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2లో కార్మికుల సమస్యలను యాజమాన్యం గాలికి వదిలేసిందని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ మండిపడ్డారు. ఆయన శనివారం పీకేఓసీ-2 డంప్‌యార్డు వద్ద కార్మికులతో మాట్లాడారు. వర్షంవలన యార్డు మొత్తం బురదమయంగా మారినప్పటికీ యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు. అనేకమంది కార్మికులు బురదలో జారి పడుతుండడంతో దెబ్బలు తగిలాయన్నారు. బేస్‌వర్క్‌షాప్‌లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. యాజమాన్యం వద్దకు పీకేఓసీ-2 కొత్త సైట్ ఆఫీస్ వద్దగల సమస్యలను తీసుకెళ్లినప్పటికీ స్పందించడంలేదని, అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్మికుల సంక్షేమమే సంస్థ ధ్యేయమంటూ పేరుకు ప్రకటనలు చేస్తున్నారు తప్ప పరిష్కరించడంలో చిత్తశుద్ధి లేదన్నారు. ఈ ప్రమాదాలకు బాధ్యతవహించాల్సింది యాజమాన్యమేనన్నారు. ఏఐటీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## రజతోత్సవ వేడుకలకు తరలి వెళ్లిన గిరినీ శ్రేణులు

*తొర్రూరు మే 31 ప్రభాతవార్త*




హైదరాబాద్ లోని జలవిహార్ లో శనివారం టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రజతోత్సవ కార్యక్రమానికి తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గిరినీ జాతీయ కౌన్సిల్ సభ్యులు తీగల కృష్ణారెడ్డి, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ కృష్ణ ప్రసాద్ గజ్జల వినోద్ రెడ్డి, నన్నపురాజు నారాయణ రాజులు సంయుక్తంగా మాట్లాడుతూ గిరినీ ఆవిర్భావించి నేటికీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ఆధ్వర్యంలో రజతోత్సవ సంబరాలు నిర్వహించడం గర్వకారణమని, ఈ వేడుకలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి అధిక సంఖ్యలో గిరినీ సంఘానికి సంబంధించిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరు జరుగుతుందని తెలిపారు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు విరోచిత పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నారని తెలంగాణ సాధించుకున్న సమయంలో కొంతమంది జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం అర్పించారని వారిని గుర్తు చేసుకొనడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బందు శ్రీధర్.సదాశివుడు. ఇమ్మడి రాంబాబు. ఎండి అమీర్.వెల్తూరి పూర్ణ రామచందర్. దరవత్ రాజేందర్.కుక్కల కృష్ణ. పెందోట కిషన్ రావు. మహంకాళి వెంకటేశ్వర్లు. గట్టు నాగార్జున.మంద యాకమల్లు.మడిపెద్ది కార్తీక్. పొన్నోజు యశ్వంత్.ఎండి ఏజాస్. రెడ్డబోయిన దిలీప్.ఒరుగంటి సైదులు. తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ధాన్యాన్ని దొంగిలిస్తున్నారు

*నర్సింహులపేట,మే31 ప్రభాతవార్త*

నర్సింహులపేట మండల కేంద్రంలోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు ధాన్యాన్ని దొంగిలించారని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకుబ్ శనివారం తెలిపారం.జయపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మందుల యాకన్న,చంద్రయ్య ఇద్దరు అన్నదమ్ములకు చెందిన ధాన్యాన్ని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో పోశారు.కాంటాలు కాకపోవడంతో రోజువారీగా ఇంటికి వెళ్లి వస్తున్నారు.శనివారం ఉదయం టార్పాలిన్ లేపి చూడగా 4 క్వింటాళ్ల దాన్యం దొంగిలించిన ఆనావాళ్ళు కనిపించాయి.దీంతో స్థానిక పోలీస్ స్టేషన్,తహశిల్దార్ కు ఫిర్యాదు చేశారు.కొనుగోలు కేంద్రంలో ధాన్యానికి రక్షణ కల్పించాల్సిన పిఎసిఎస్ సిబ్బంది నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## జిలిటన్ స్టిక్స్ పట్టివేత ముగ్గురిపై కేసు నమోదు,ట్రాక్టర్ స్వాధీనం

*నర్సింహులపేట, ప్రభాతవార్త మే 31:*

ఎనిమిది జిలీటన్ స్టిక్స్ పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి ఒక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నట్లు నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ శనివారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పడమటిగూడెం శివారులో జక్కుల రాములుకు చెందిన పంట పొలంలో మరిపెడకు చెందిన నర్సింహారావు అనే వ్యక్తి జిలీటన్ స్టిక్స్ అమ్మగా శ్రీను అనే వ్యక్తి కంప్రెషర్ ట్రాక్టర్ తో పేలుడుకు పాల్పడుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు వారిని పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసుకుని ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

### -- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుండి 100 రోజుల వరకు ఏర్పాటు చేసిన ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు విధిగా కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ పతాక ఆవిష్కరణ మొదలుకొని సెప్టెంబర్ 9వ



తేదీ వరకు కార్యక్రమాలు ఉన్నాయన్నారు. ప్రతి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు మెప్మా సిబ్బంది, సంఘ సభ్యులు పలు కార్యక్రమాలలో హాజరు కావాలని ఆయన తెలిపారు. వార్డులలో డ్రైన్, నాళాలు గుర్తించాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. చెత్త సేకరణ కార్యక్రమాలపై వార్డులలో ప్రజలకు మరొక్కసారి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు మరింత చేరువ కావడానికి సోషల్ మీడియాలతో ప్రచారం చేయాలని, చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావడానికి, పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య కార్మికులతో పాటు సంఘ సభ్యులు ర్యాలీలో ప్రతి సంఘం నుండి పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ నరేష్, వికాస్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి, టిపిబిఒ దీపిక, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, మెప్మా సిఎల్ఆర్పిలు జ్యోతి, మంజుల, సిబ్బంది రాజేందర్, కుమార్, ఉస్మాన్ పాషా, సంతోష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన మైనార్టీ నాయకులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన పెండెం సర్వేశం తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల ధర్మారం గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు శనివారం



సర్వేశం ను శాలువాతో ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సన్మాన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ సలీం పాషా, మహమ్మద్ అక్బర్ పాషా, మహమ్మద్ ఫజలుల్ రెహమాన్, అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను అపహరించిన వ్యక్తిపై కేసు నమోదు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
మైనర్ బాలికను అపహరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని ఆబాది జమ్మికుంట కు చెందిన కనకం శ్రీకాంత్ అనే వ్యక్తి మైనర్ బాలికను తన తల్లిదండ్రులకు తెలియకుండా అపహరించినట్లు, మైనర్ బాలిక పిన్ని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు.....

**వీణవంక, ప్రభాత వార్త:**
అర్హులైన నిజమైన నిరుపేదలకు గృహాలు మంజూరి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అతిథి డెవలపర్స్ అధినేత మండల కాంగ్రెస్ పార్టీ యువనేత కొమ్మిడి రాకేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎలబాక గ్రామానికి చెందిన నల్లగొండ భాగ్యమ్మ, పిల్లి పద్మలకు, అదే విధంగా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దర్శనాల హేమంత్, ఉండాడి పోచమ్మలకు ఇందిరమ్మ పథకం ద్వారా గృహాలు మంజూరీ కాగా శనివారం భూమి పూజ చేశారు. అనంతరం రాకేష్ రెడ్డి మాట్లాడుతూ విడతల వారీగా గృహాలు అర్హులకు అందుతాయని, ఎవ్వరూ అధైర్యపడవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నల్ల కొండాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సతీష్ గౌడ్, యూత్ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, ఎలబాక గ్రామశాఖ అధ్యక్షుడు తోకల సంపత్ రెడ్డి తో ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మికుంట చేనేత సంఘాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
రాణి అహిల్యా బాయి హోల్కర్ త్రిశత జయంతి ఉత్సవాల సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని చేనేత సంఘాన్ని శనివారం బిజెపి జమ్మికుంట పట్టణ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు



మాట్లాడుతూ అహిల్యా బాయి హోల్కర్ గొప్ప పరిపాలనాదక్షురాలు, హిందూ మందిరాల పునర్నిర్మాత మాతా అని కొనియాడారు. 300వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆమె చేసిన గొప్ప పనులను ప్రజలకు తెలియచేసి చరిత్రలో ఆమెకు సరైన స్థానం మనం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మహిళ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కంకణాల రమాదేవి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కేస స్వరూప, కనుమల్ల లక్ష్మి, మోట్టె అనిత, కొండ్ర సులోచన, కేశపురం శ్రావణి, పల్లెపు రవి, కొండ్లె నగేష్, ఎదులాపురం అశోక్, యాంసాని సమ్మయ్య, మోడం రాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బిల్ కలెక్టర్ గా విధులు



నిర్వహిస్తున్న పులాల కుమార్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుమార్ మృతి చాలా బాధాకరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బోగం వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రణవ్ బాబు పరామర్శ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ పట్టణంలో అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ టీచర్ పంజాల రాఘవులు గౌడ్, ఒడ్నాల కమలమ్మ కుటుంబ సభ్యులను హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు శనివారం సందర్శించి పరామర్శించారు. వారి మృత దేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రణవ్ బాబు వెంట సొల్లు బాబు, దశరథం, కొల్లూరి కిరణ్, మేకల తిరుపతి, గూడూరి స్వామి రెడ్డి, వడ్లూరి విజయ్ కుమార్, ఆర్కే రమేష్, గంజి జయవర్ధన్, అల్లి రమేష్, మక్కపల్లి రమేష్, సలీం పాల్గొన్నారు.



## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు పర్యవేక్షణలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది శనివారం పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సిబ్బంది మాట్లాడుతూ ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను,




సిగరేట్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను, పొగాకు ఒక జీవితమే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. భారత ప్రభుత్వం పొగాకును కొన్ని బహిరంగ ప్రదేశాల్లో వినియోగించడం నిషేధికరించిందని, అందుకే ప్రతి సంవత్సరం పొగాకు, ధూమపానం తీసుకోవడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు మే 31 తేదీన పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. పొగాకు వినియోగాన్ని తగ్గించుకుంటూ పోవడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని, పొగాకును వినియోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో అంతేకాకుండా పొగాకును వాడడం వల్ల భవిష్యత్తు తరాలకు ఎలాంటి నష్టాలు జరుగుతాయో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ చందన, డాక్టర్ మహోన్నత పటేల్, డాక్టర్ పరహానుద్దీన్, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్లు రత్నకుమారి, అరుణ, కుసుమ కుమారి, సదానందం, ఆరోగ్య శాఖ సిబ్బంది నరేందర్, సరళ, వనజ, సావిత్రి, సాజిదా పర్వీన్, రాధా, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి మాధవి ని కలిసిన వివిధ సంఘాల నాయకులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
హుజురాబాద్ ఏసిపి గా పదవి బాధ్యతలు స్వీకరించిన వాసంశెట్టి మాధవి ని శనివారం పలు సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఏసిపి ని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, రాజేందర్, భాస్కర్, ధనవర్ష రాజు, మైకల్ రాజేందర్, సమ్మయ్య, చింత శ్రీనివాస్, తులసి లక్ష్మణమూర్తి, రమాదేవి, కుమార్, శ్రీధర్, అనిల్, బిసి సిటిజన్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉపాధ్యక్షులు ఆలేటి రవీందర్, ప్రధాన కార్యదర్శి సందెల వెంకన్న, కోశాధికారి ఆకుల సదానందం, కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్ పటేల్, సభ్యులు మాజీ సర్పంచ్ పరంధాములు, తాటిపాముల కనకయ్య, సాగర్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, బుర్ర కుమార్ గౌడ్, ట్రస్మ మండల అధ్యక్షులు వకులాభరణం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పొరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర్, ట్రస్మా నియోజకవర్గ ఇంచార్జి బద్దుల రాజ్ కుమార్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

## -వనమహోత్సవ నిర్వహణకు సిద్దంగా ఉండాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టంపై అమలుకు పకడ్భందీగా ఏర్పాట్లు చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్స ల్‌టొప్పో, వీరబ్రహ్మచారి, డిఎఫ్‌వో విశాల్‌లతో కలసి ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్‌వోఆర్ చట్టం ద్వారా ప్రజలకు, రైతులకు న్యాయపరమైన, వేగవంతమైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 3నుండి 20వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భూసమస్యల పరిష్కారానికి రైతులు ధరకాస్తులు ఇవ్వాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్స వం సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించే వేడుకలు ఘనంగా నిర్వహించాలని ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ జాటోతు రామచంద్రునాయక్ హాజరవనున్నట్లు పెర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక ప్రసంగం సిద్ధం చేయాలని, ప్రాంగాణంలో శానిటేషన్, సౌండ్‌సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాలు, షామియానాలు, చైర్స్, త్రాగునీరు, డేకరేషన్ తదితర అంశాలను సంబందిత అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలో వనమహోత్స వం నిర్వహణకు అన్ని విభాగాలు సిద్ధంగా ఉండాలని, జిల్లాకు కేటాయించిన 50లక్షల 13వేల 500 కాగా అన్ని విభాగాల వారు లక్ష్యాన్ని పక్కగా పూర్తిచేసి జిల్లాను హరితవనంగా మార్చుటకు కృషిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీసీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిపిఓ హరిప్రసాద్, డిఏఓ విజయనిర్మల, డిఎస్‌ఓ ప్రేమ్‌కుమార్, సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి, డిఈవో రవీందర్‌రెడ్డి, డిఎంహెచ్‌వో డాక్టర్ రవిరాథోడ్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్, ఆయా విభాగాల అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# శిక్షణలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి

## సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సర్వేర్ శిక్షణ ఉపయోగపడుతుంది

## జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

## శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులకు ట్రైనింగ్ కిట్ల అందజేత

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




సింగరేణి జీవిటిసిలో లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని శనివారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణలో పాల్గొంటున్న అభ్యర్థులకు ట్రైనింగ్ కిట్లను అందచేసి శిక్షణా కార్యక్రమంలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అభ్యర్థుల భవిష్యత్తు అభివృద్ధికి, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికీ లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో 87 మంది అభ్యర్థుల జాబితాను కమిషనర్ కార్యాలయం నుండి ఎంపిక చేశారని తెలిపారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజున అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. కమిషనర్ కార్యాలయం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం థియరీ తరగతులు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. సోమవారం నుండి క్షేత్ర స్థాయిలో సర్వే శిక్షణ ప్రారంభం కానుందని తెలిపారు. మొత్తం శిక్షణా కాలం 50 పని దినాలు ఉంటుందని స్పష్టం చేశారు. జులై 28, 29 తేదీలలో ఫీల్డ్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారురెండవ దశ శిక్షణ తరగతులు ఆగస్టు మాసం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

## పదవి విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పోలీస్ శాఖలో 36 ఏళ్లుగా సేవలందించి శనివారం పదవీ విరమణ పొందిన ఇద్దరు ఏఎస్సైలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఘనంగా సత్కరించి, గృహపకరణాలు అందజేశారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పల్నాటి సాంబయ్య, ఘనపురం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న పోరిక రతన్ సింగ్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షి ంచారు. సుమారు 36 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగులు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి ఏ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం, శ్రీకాంత్, కిరణ్, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, విశ్రాంత ఏఎస్సైల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల వాడకం ఆరోగ్యానికి హానికరం

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



పొగాకు ఉత్పత్తుల వాడకం వలన ఆరోగ్యానికి హానికర మని మహబూ బాబాద్ జిల్లా ప్రధా న్యాయ మూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్స వాన్ని పురస్కరించుకొని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మొదటగా న్యాయశాఖ ఉద్యోగులచే మేము పొగాకు ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించబోమని వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వాడకం వలన ఉపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్, గుండెజబ్బులు, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాది తదితర అనారోగ్యాలకు గురవుతారన్నారు. పొగాకులో ఉండే రసాయనాలు ఊపిరితిత్తులు, నోరు, గొంతు, అన్నవాహిక, ముత్రాశయం, ఇతర అవయవాల్లో క్యాన్సర్ వచ్చే ప్రమాధం ఉందన్నారు. దూమపానం సంతానోత్పత్తిని తగ్గిస్తుందని, గర్భిణీ స్త్రీలలో గర్భధారణలో సమస్యలు వస్తాయని, మధుమేహం వచ్చే ప్రమాధం ఉందన్నారు. దూమపానానికి దూరంగా ఉండడం ద్వారా అనేక ప్రమాదాల నుండి రక్షించుకోవచ్చని ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అధనపు జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్, జిల్లా కోర్టు పరిపాలన అధికారి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వాడకం ఆరోగ్యానికి హానికరం

## జూనియర్ సివిల్ జడ్జి దిలీప్ కుమార్ నాయక్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి



కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు తెలిసిన వారితో పొగాకు వాడటం మాన్పించాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్స వం సందర్భంగా శనివారం కోర్టు ప్రాంగణంలో ప్రతిజ్ఞ చేశారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ..పొగాకు వాడటం వలన కాన్సర్ బారిన పడుతారని, మెదడు, గుండె మరియు ఊపిరితిత్తులకు చాలా ప్రమాదం అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లంపల్లి మండల ఏర్పాటులో మంత్రి సీతక్క కృషి ఎనలేనిది

## కత్తి మొగిలి గౌడ్,భవిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క కి రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భవిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కత్తి మొగిలి గౌడ్ అన్నారు. మల్లంపల్లి మండలంగా ప్రకటనలో ఆదివాసి ముద్దుబిడ్డ సీతక్క కృషి ఎనలేనిదని కొనియాడారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష ఎమ్మెల్యే గా ఉండి మల్లంపల్లి మండలం గురించి అనేకసార్లు శాసనసభలో గళం ఎత్తిన ఘనత సీతక్కదన్నారు. ఎన్నో సార్లు అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా మండలాన్ని ఏర్పాటు చేయకపోగా అనేకమార్లు సీతక్క ప్రతిపాదనను నాటి బిఆర్ఎస్ పాలకులు తోసిపుచ్చారు. అప్పటి ప్రభుత్వంలో జిల్లా పరిషత్ చైర్మన్ గా వున్నా కుసుమ జగదీశ్ అకాల మరణం చెందాడు. పార్టీలు వేరైనా మల్లంపల్లి మండల ఏర్పాటు కట్టుబడి, ఇచ్చిన మాట మీద నిలబడి ఎన్నికలకు ముందు చేసిన వాగ్దానం ప్రకారం మల్లంపల్లి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన మంత్రి సీతక్కకు ఆజన్మాంతం రుణపడి ఉంటామని అన్నారు. జేడి మల్లంపల్లి గా మల్లంపల్లి మండల ఏర్పాటుకి కృషి చేసిన మంత్రి సీతక్క పార్టీలు వేరైనా దివంగత నాయకుడి ఇచ్చిన గౌరవం మంత్రి సీతక్క గొప్ప రాజకీయ నాయకత్వ విలువలకు నిదర్శనమన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్ల పరిశీలన

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వ వేడుకల ఏర్పాట్లను శనివారం ..డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ, వేడుకలు, ప్రముఖులు, మీడియా, అతిథుల కోసం ఏర్పాటు చేసే సీటింగ్ గ్యాలరీ ప్రాంతాన్ని పర్యవేక్షి ంచారు. డయాస్, అలంకరణ, మైక్, స్పీకర్స్, తాగునీరు, తదితరాలపై పలు సూచనలు చేశారు. ఈ మేరకు పోలీసుల గౌరవ వందనం, బ్యాండ్, బందోబస్తుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలు అట్టహాసంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరామ్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్ రావు, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏవో మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.